ANDHRA JYOTI VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★

Telephone 4343

చందా రేట్లు

| | ఏజెంటు ద్వారా రు.పై. | పోస్టుద్వారా రు. |
|---|---|---|
| ఒక మాసానికి | 4-62 | 5-34 |
| మూడు మాసాలకు | 13-86 | 16-02 |
| ఆరు మాసాలకు | 27-72 | 32-04 |
| సంవత్సరానికి | 55-44 | 64-08 |

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

12652

కనుపించుటలేదు

ముప్పా కొండలరావు వయస్సు 26 సంలు సీనియర్ ఫైనల్ మెడికల్ స్టూడెంట్, కాకినాడ నీవు కనుపించనప్పటి నుండి తల్లి దండ్రులు నీ గురించి ఆందోళన పడుచున్నారు. గతాన్ని మరచిపోయి నీవు వెంటనే తిరిగి రావలయును.

ముప్పా నారాయణరావు.
ఫోన్: నెం. 3167
పావయ్య స్ట్రీట్, గాంధీనగర్, విజయవాడ - 3.

సంపుటి 12 :: సంచిక 43 | విజయవాడ, ఆగస్టు 12, 1971 గురువారం | 6 పేజీలు :: 15 పైసలు

# రాష్ట్రంలో భూముల వర్గీకరణకు కమిటీ నియామకం

## అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

### భూసంస్కరణల అమలుకు సంఘం నివేదిక తోడ్పడగలదని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 11—

రాష్ట్రంలో వివిధ తరగతుల వ్యవసాయ భూములకు విలువ కట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది ఈ కమిటీ పేర్లను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు

ఈ కమిటీ తన నివేదికను నాలుగు నెలలలో ప్రభుత్వానికి సమర్పిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

కమిటీ నివేదిక వాస్తవ పరిస్థితులపై ఆధారపడి వుండగలదని, ఈ నివేదిక ప్రభుత్వం చేపట్టనున్న భూ సంస్కరణల కార్యక్రమానికి ఎంతో ఉపయోగ పడగలదని ఆశిస్తున్నారు.

భూ కమతాలపై పరైన గరిష్ఠ పరిమితి విధించడంలో ప్రభుత్వానికి ఈ నివేదిక సహాయకారికాగలదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ పెండేకంటి అధ్యక్షతన కమిటీ

ఈ కమిటీలో శ్రీ క్రింది సభ్యులు వుంటారు: శ్రీయుతులు పెండేకంటి వెంకట సుబ్బయ్య (అధ్యక్షులు ఎం పి), రాజగోపాల రెడ్డి (ఎం. పి) ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పల నాయుడు (ఎం పి), వై. వి. కృష్ణారావు, ఎస్. రఘవరెడ్డి (ఎం. ఎల్. సి.), కె. లక్ష్మీనరసింహారావు, బత్తిన సుబ్బారావు (ఎం. ఎల్. ఎ లు)

త్వరలో తగిన వ్యక్తిని కమిటీ కార్యదర్శిగా నియమిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

అయా ప్రాంతాలలో భూముల సారాన్ని బట్టి, నెటిమ్మెంటు వర్గీకరణ, భూముల స్వభావం, ఇరిగేషన్ సౌకర్యాలు ప్రాతిపదికగా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వ్యవసాయ భూములను వర్గీకరించడం ఈ కమిటీ బాధ్యత.

ప్రతితరం భూమికి సంబంధించి పగటున ఏడాదికి మొత్తం పలసాయం, ఒకరాదాయం నిర్ణయిస్తారు. ఇందులు అయిదు సంవత్సరాల కాలం పరిశీలనకు ప్రాతిపదికగా తీసుకొంటారు. ఏ ఏ భూములలో ఎన్నెన్ని పంటలు పండుతున్నాయి, ఏ ఏ పంటలు మార్చి వేస్తున్నారు, వివిధ పంటల ద్వారా ఎంతెంత మొత్తం పలసాయం వస్తున్నదీ, పండిన పంటకు పగటున ధరలు ఎలా నిర్ణయం అవుతున్నదీ, ఏ ఏ భూములకు ఎంతెంత పన్నులు నెత్తు వసూలుచేస్తున్నదీ ఈ కమిటీ పరిశీలిస్తుంది.

వెనుకటి తరగతుల కమిషన్ నివేదికపై తన అభిప్రాయాన్ని సందర్భంగా సభలో స్పష్టం చేసుకుంటూ ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు.



ప్రఖ్యాత చిత్రకారుడు శ్రీ అవనీంద్రనాథ్ టాగోర్ శత జయంత్యుత్సవాల సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక తపాలా బిళ్ళల ఆల్బంను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ బహూకరిస్తున్నప్పటి చిత్రం

## కడచిన ఏడాదిలో తెలంగాణా అభివృద్ధి

### ప్రత్యేక నిధి తొమ్మిది కోట్లలో రు. 894.68 లక్షలు ఖర్చుపెట్టినట్టు అసెంబ్లీలో వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 11—

1969-70 సంవత్సరానికి తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి కేటాయించిన ప్రత్యేక నిధులు తొమ్మిదికోట్ల రూపాయలలో, ఖర్చు చేసినది. రు. 849.68 లక్షలు అని ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడు రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ టి. వి. ఎస్. చంద్రశేఖరరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ నరసింగరావు పై వివరం యిచ్చారు.

ఈ అభివృద్ధి పరిశ్రమలు 20 వేల మందికి ఉద్యోగాలు దొరుకగలవని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రత్యేక నిధులక్రింద జరిగిన పనులలో గ్రామీణ విద్యుదీకరణ ఒకటని, 422 గ్రామాలలో పథకం అమలులో వుందని. ఇప్పటికి 413 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు ఏర్పాటు జరిగాయని శ్రీ నరసింగరావు తెలిపారు.

ఓవర్ డ్రాఫుల సమస్య

శ్రీ స్వర్ణ వేమయ్య అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కర్ రెడ్డి జవాబిస్తూ, గత జూన్ నాటికి రాష్ట్రం వరకుపున్న ఓవర్ డ్రాఫులను తీరుమానం చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వద్ద రు. 24 కోట్లు ఋణంగా తీసుకున్నదని చెప్పారు.

జూలై ఒకటి నాటికి ఓవర్ డ్రాఫ్టు రు. 2.42 కోట్లు వుందని, తాజాగా రు. 13 కోట్లు వుందని మంత్రి అన్నారు.

ప్రభుత్వం వ్యయంలో పెరుగుదల ఓవర్ డ్రాఫ్టుకు ప్రధాన కారణమని, ఈ సమస్యను ఆర్థిక రంగంలో కొన్ని చర్యలద్వారా, ప్రత్యేక ఋణాలద్వారా పరిష్కరించవలసినదని అన్నారు.

గోదావరి బరాజ్

గోదావరి బరాజ్ నిర్మాణానికి రు. 28.5 కోట్లు ఖర్చు కాగలదని, బరాజ్‌కి చెందిన కొంత భాగం (రైలీ స్లూయిస్) పని ప్రారంభమైనదని ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్ధారెడ్డి చెప్పారు.

బరాజ్ నిర్మాణం సందర్భంగా రైతుల సంక్షేమం ముందుగానే అభివృద్ధి లేపే క్రింద రు. 5-6 కోట్లు వసూలయేటట్లు ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకున్నదని మంత్రి చెప్పారు.

అయితే గత సంవత్సరం మార్చినాటికి తూర్పుగోదావరి జిల్లాలో 35 లక్షల 18,797 రూపాయలు, పశ్చిమగోదావరి జిల్లాలో 43 లక్షల 33,671 రూపాయలు లెవీ వసూలయింపబడినదని అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు రివైజ్డ్ ఎస్టిమేట్

శ్రీశైలం ప్రాజెక్టు రివైజ్డ్ ఎస్టిమేట్లు రు. 83.24 కోట్లు అయినదని, లోగడ అదు కొన్న ఎస్టిమేటు రు. 44 కోట్లు అని విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

ఇంతవరకు శ్రీశైలం ప్రాజెక్టు పనులకు 27.33 కోట్లు ఖర్చయినదని అన్నారు. రివైజ్డ్ ఎస్టిమేట్సును పరిశీలిస్తున్నామని, వాటిని అనుమతికోసం ప్రాజెక్టు బోర్డుకు నివేదించనున్నామని అన్నారు.

అయినప్పటికీ ప్రణాళికాంతానికి ప్రాజెక్టు పని పూర్తికాగలదని చెప్పారు.

పొగాకు నిల్వల సమస్య

పొగాకు నిల్వల సమస్య గురించి, వాటి ధరలకు మార్కెట్లు చూసే విషయమై పర్యవేక్షణ చేసే లెవల్ హైదరాబాదులో పొగాకు రైతుల ప్రతినిధులతో, బోర్డుతో కంపెనీల ప్రతినిధులతో ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మార్కెటింగ్ మంత్రి శ్రీ రామచంద్ర రావు కల్యాణి తెలిపారు.

1969-70లో పోస్టుమెక్ యూనియన్ 10 వేల టన్నుల పొగాకును కొనగా, ఈ ఏడాది 15 వేల టన్నులు కొనుట్ట అయిన చెప్పారు.

అత్యవసర సిబ్బందికి సమ్మె కాలానికి జీతాలు

అత్యవసర (కాంటిన్‌జెంట్) సిబ్బందికి సమ్మెకాలానికి జీతాలు చెల్లించే సమస్య ప్రభుత్వం పరిశీలనలో వున్నదని ఆర్థికమంత్రి చెప్పారు.

ప్రభుత్వం జీతాల చెల్లింపుకు సుముఖంగా వున్నదా అని అడుగగా, "ఏదో

(మిగతా 3 వ పేజీలో)

## లోకం తీరు

"గుల్బర్గా దగ్గర గ్రామంలో కడవ మంచినీరు 25 పైసలట!"

అక్కడ దాకా దేనికి! ఇంకా నాలుగు రోజులు వాతావరణం ఇలాగేవుంటే, మనకి అంతే"

## కొన్ని సందర్భాలలో రైతులపై పెనాల్టీల రద్దు

### కలెక్టర్లకు ఆదేశాలు పంపినట్టు అసెంబ్లీలో రెవిన్యూ మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 11—

ఏ జలాధారంనుంచి అక్రమంగా నీటిని వాడుకొనకుండాను, అక్రమంగా వాడుకున్నప్పటికీ ఆయకట్టుకు దెబ్బతగలని కేసులలో పెనాల్టీలను పునః పరిశీలించవలసిందిగా కలెక్టర్లను కోరినట్టు రెవిన్యూ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నేడు అసెంబ్లీలో చెప్పారు.

శాసనసభకు రెవిన్యూ పద్దులను సమర్పించిన తరువాత మంత్రి ఒక ప్రకటన చేస్తూ 1376-1379 ఎసలీ మధ్య కాలంలో కొన్ని రూపాయల వరకు పెరగవచ్చునని గవర్నర్ శ్రీ ధర్మవీర తెలియజేశారు.

శాసనసభకు రెవిన్యూ పద్దులను సమర్పించిన తరువాత మంత్రి ఒక ప్రకటన చేస్తూ 1376-1379 ఎసలీ మధ్య కాలంలో కొన్ని రూపాయల వరకు పెరగవచ్చునని గవర్నర్ శ్రీ ధర్మవీర తెలియజేశారు.

మిగతా కేసుల విషయంలో పెనాల్టీలను అసలు కేసులను బట్టి మామూలు నీటి తీరు వరకు రెండు రెటకు మించకుండా పెనాల్టీలు విధించడానికి కలెక్టర్లకు అధికార మిచ్చినట్టు ఆయన తెలియజేశారు.

భూమిలేని పేదవారికి ఇంకా 471 వేల ఎకరాల భూమిని పంపిణీ చేయవలసి వున్నది. దాన్ని వచ్చే మార్చి అఖరునాటికి పంపిణీ చేయగలమని ఆయన చెప్పారు.

## ముజిబుర్ రహమాన్ విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 11— బంగ్లా బంధు షేక్ ముజిబుర్ రహమాన్‌పై సైనిక న్యాయస్థానంలో విచారణ ప్రారంభమైందని ఆకా రేడియో వెల్లడించింది.

మైసూరు రాష్ట్రంలో జరు నివారణ కార్యక్రమాలపై అప్పు చేస్తున్న నిధి పని నిధి అదనపు చేయడానికి సిద్ధంగా వున్నదని ముఖ్యమంత్రి చెప్పినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితి గురించి ప్రధానికి వివరించే కమిటీ శ్రీ బ్రహ్మానందరెడ్డి రేపు ఢిల్లీ వెడుతున్నారు.

## దుర్భిక్షం నివారణకు యుద్ధప్రాతిపదికపై కార్యక్రమం

### చర్చలకు ఆగస్టు మూడవ వారంలో అన్ని పార్టీల లెజిస్లేటర్స్ సమావేశం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 11—

దుర్భిక్ష పరిస్థితులను నిర్మూలించడానికి యుద్ధం ప్రాతిపదికపై కార్యక్రమాన్ని రూపొందించే విషయంపై చర్చించే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల మూడవ వారంలో అఖిలపక్ష లెజిస్లేటర్స్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు.

ఈరోగా ముఖ్యమంత్రి రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులను గురించి జిల్లా కలెక్టర్లతో, అధికారులతో చర్చలు జరుపుతూ సమాచారం సేకరిస్తూ వుంటారు.

నేటి సాయంత్రం అధికార కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన సభ్యులు రాష్ట్రంలో ఏర్పడుతున్న తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

పరిస్థితిని ప్రభుత్వం చక్కగా గమనిస్తున్నదని ప్రజల అవసరాలు తీర్చడానికి పరిస్థితిని అదుపు చేయడానికి సిద్ధంగా వున్నదని ముఖ్యమంత్రి చెప్పినట్టు తెలుస్తున్నది.

## ప్లెబిసైట్ ద్వారా కాశ్మీర్ సమస్యకు పరిష్కారం

మద్రాస్, ఆగస్టు 10— ఉత్తర స్థాయి అంతర్జాతీయ అధికారుల పర్యవేక్షణలో ప్లెబిసైట్ నిర్వహించి కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించాలని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి సూచించారు.

కాశ్మీర్ ప్రజలు, పాకిస్తాన్‌లో కలిసి కలవాలనుకుంటున్నారా లేక ఇండియాలోనే వుండిపోవాలనుకుంటున్నారా అనే విషయం త్వరగా తేలిపోతే మంచిదని స్వరాజ్యలో ఒక వ్యాసంలో ఆయన పేర్కొన్నారు.

## ప్రప్రథమ భారత ఉపగ్రహం

### 1974లో ప్రయోగం సాధ్యమని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11— భారత దేశం శాస్త్రీయ పరిశోధనల నిమిత్తం ప్రప్రథమ ఉపగ్రహాన్ని 1974లో ప్రయోగించగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోకసభలో తెలిపారు.

ఈ ఉపగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట కేంద్రం నుంచి ప్రయోగిస్తారు. దీని ఖర్చు మూడు కోట్ల రూపాయలు. ఈ ఉపగ్రహం పూర్తిగా భారత శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి తయారు కానుందని, ఈ ఉపగ్రహం తయారీలో ఏ విదేశంతోను పొత్తులేదని ఆమె చెప్పారు.

## రాజ్యాంగం సవరణ బిల్లు

### రాజ్యసభలో ప్రథమ పఠనం సందర్భంలో అత్యధిక సంఖ్యాకుల ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

రాజ్యాంగం 24వ సవరణ బిల్లుకు నేడు రాజ్యసభ ఆమోదం లభించింది. ప్రథమ పఠనం ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 182 ఓట్లు, వ్యతిరేకంగా తొమ్మిది ఓట్లు వచ్చాయి

ఓటుపై సాధారణ చర్చ ముగింపు సందర్భంలో ఓటింగ్ తీసుకొనడం జరిగింది. చర్చకు కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే సమాధానంచెప్పారు.

సెలెక్టు కమిటీకి బిల్లును ప్రతిపాదించాలనే జనసంఘం సవరణను ఇంతకుపూర్వం సభవారు 180 ఓట్లు అనుకూలంగాను, పది ఓట్లు వ్యతిరేకంగా నిర్ణయించారు.

జనసంఘం సభ్యుడు శ్రీ దీనాంజర్ దాస్ నాయకత్వాన సభ నుంచి వాకౌట్ చేశారు.

ఓటును లోకసభ ఇంతకు పూర్వం ఆమోదించింది.

రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలతో సహా ఏ భాగాన్నయినా సవరించే అధికారం ఈ బిల్లు ద్వారా పార్లమెంటుకు లభిస్తుంది. గోలక్‌నాథ్ కేసులో సుప్రీం కోర్టు తీర్పును దృష్ట్యా ఈ సవరణ అవసరమయింది.

## రాష్ట్రంలో 14 జిల్లాలు వెనుకబడిన ప్రాంతంగా నిర్ణయం

### అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11— కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక సహాయం అందచేసే నిమిత్తం రాష్ట్రంలో 14 జిల్లాలను కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలుగా ప్రకటించినట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో చెప్పారు.

ఆ జిల్లాలు ఇవి: చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు, మెదక్, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్లు నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, ఒంగోలు.

రెవిన్యూ పద్దులపై చర్చలో జోక్యం చేసుకోటం రాష్ట్ర ప్రభుత్వం సిఫారసులపైనే ఈ జిల్లాలను కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలుగా ఎన్నిక చేసినవి ముఖ్యమంత్రి చెప్పారు.

కొత్త పరిశ్రమలను నెలకొల్పటం ఇప్పుడాకి ఈ విధంగా చేస్తున్నట్టు అయిన పేర్కొన్నారు.

ఆ మండలాలను త్వరలో ప్రకటించగలరని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేసినప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

## ఉథాంట్‌కు ఇండియా సందేశం

### రహమాన్ ప్రాణాన్ని కాపాడాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 11 — పాకిస్తాన్ పై తమ వలుకుబడిని ఉపయోగించి, ప్రస్తుతం కోర్టు-మార్షల్ విచారణను ఎదుర్కొంటున్న అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్ ప్రాణాన్ని కాపాడాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు ఇండియా ఒక అత్యవసర సందేశాన్ని పంపింది.

ఈ విషయాన్ని నేడు రాజ్యసభలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ వెల్లడించారు.

శ్రీ మానసింగ్ పక్ష అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయాన్ని తెలియజేశారు.

ఉథాంట్‌కు తాను పిన్న సందేశాన్ని పంపినట్టు శ్రీ స్వర్ణసింగ్ ప్రకటించారు.

సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ అంద్రీ గ్రోమికోతో ఈ విషయాన్ని చర్చించారా? అని ప్రశ్నించగా, ఈ విధమైన "బాటకపు విచారణ" జరపకుండా పాకిస్తాన్ పై ఒత్తిడి తీసుకొనిరావడాన్ని శ్రీ గ్రోమికో గట్టిగా సమర్థిస్తున్నట్టు శ్రీ స్వర్ణసింగ్ బదులు చెప్పారు.

## కోస్తా జిల్లాలలో డిస్టిలరీ స్థాపన

ఆంధ్ర ప్రాంతంలో ప్రభుత్వం కొత్త డిస్టిలరీ స్థాపనకు సూత్రప్రాయంగా ఏర్పాటయిందనిన ఎక్సయిజ్ పద్దులను ప్రతిపాదిస్తూ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు చెప్పారు. దాన్ని 50 లక్షల ఖర్చుతో కోస్తా జిల్లాలో తగు స్థలంలో ఏర్పాటు చేయాలనని అయిన అన్నారు.

అల్కహాల్ తయారికి రాయలసీమజిల్లాలో ఒక సహకార ఉత్పత్తి ఫ్యాక్టరీకి అనుమతి నివ్వడం జరిగినదని ఆయన అన్నారు.

1970-71 ఆర్థిక సంవత్సరంలో రివెన్యూలను తీసివేసిన తదుపరి మొత్తం ఎక్సయిజ్ ఆదాయం 35 23 కోట్లని, అంతకుముందు సంవత్సరం 25 37 కోట్లు మాత్రమేనని మంత్రి చెప్పారు

ఎక్సయిజ్ రెవిన్యూ ఈ ఏడాది మరింత పెరగవచ్చునని శ్రీ కృష్ణమూర్తి నాయుడు చెప్పారు.

## తూర్పుబెంగాల్ సమస్యకు రాజకీయ పరిష్కారం

### సత్వర చర్యలు గైకొనాలని ఇండియా, సోవియెట్ సంయుక్త ప్రకటనలో సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

తూర్పు బెంగాల్‌లో రాజకీయ పరిష్కారం సాధించే నిమిత్తం సత్వర చర్యలు గైకొనాలని ఇండియా సోవియెట్ యూనియన్‌లు నేడు సూచించినవి.

సోవియెట్ విదేశాంగ మంత్రి అంద్రీ గ్రోమికో అధికార పర్యటన ముగింపు సందర్భంగా విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం జరగాలని పేర్కొన్నారు.

శరణార్థులు తిరిగి తమ ఇళ్ళకు వెళ్ళడానికి భద్రత కల్పించే పరిస్థితిని కల్పించాలని ఉభయదేశాలు సూచించినవి. మొత్తం పాకిస్తాన్ ప్రజల ప్రయోజనాల పరిరక్షణకు, శాంతి స్థాపనకు ఇది ఒక్కటే సరైన మార్గమని ప్రకటనలో వివరించారు.

ఇటీవల ఇండియా-సోవియెట్ యూనియన్ మధ్య కుదిరిన శాంతి, మైత్రి సహకారం ఒప్పందం "విశిష్టమైన చరిత్రాత్మకమైన సంఘటన" అని సంయుక్త ప్రకటనలో వర్ణించారు.

ఉభయదేశాల మధ్య సహకారం విస్తృతం కావడానికి, విస్తరించడానికి ఈ ఒప్పందం తోడ్పడగలదని విశదపరచారు.

కొన్ని రోజుల క్రితం కూర్చీలో జరగనున్న మలయాళంపై జరిగిన దాడుల సందర్భంలో తగు చర్యలను తీసికొనవలసిందిగా పైమాసు ప్రభుత్వాన్ని కేరళ కోరినట్టు తెలియ వేంద్రం వార్త.

## రాజస్థాన్ సరిహద్దులలో ఉద్రిక్త పరిస్థితి

జైపూర్, ఆగస్టు 11— బార్మేర్ జిల్లా గడ్రా రోడ్డు రంగంలో ఇండో-పాకిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

గత అర్ధరాత్రి సరిహద్దు అవల తుపాకి కాల్పులు పనిపిందడంతో ప్రజలు, అధికారులు అప్రమత్తతతో వుంటున్నారు.

సరిహద్దుగ్రామం ప్రజలు తాజాపరిణామాలను గురించి అధికారులకు తెలియజేయడానికి హటాహటాటిని బార్మేర్ వెళ్ళారు. ఎటి పరిసీలనులైనా ఎదుర్కొనడానికి సరిహద్దు భద్రతాదళం సిద్ధంగావుంది.

గడ్రారోడ్డుకు రైళ్ళ రాకపోకలను రద్దు చేశారు. అయితే నిన్నరాత్రి అవాంఛనీయమైన సంఘటన ఏదీ జరగలేదు.

## కావేరి వివాదం

### నేడే సుప్రీంకోర్టులో తమిళనాడు పిటిషన్ విచారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11 — కావేరి నదిపై హేమావతి, కబినీ ఆనకట్టలను నిర్మించడం నుంచి మైసూరు ప్రభుత్వాన్ని నిరోధిస్తూ ఇంజంక్షన్ ఉత్తరువు జారీచేయాలన్న తమిళనాడు ప్రభుత్వం పిటిషన్‌ను రేపు విచారణ జరపడానికి సుప్రీంకోర్టు నేడు విశ్వాసించింది

తంజావూరు జిల్లా రైతులు దాఖలుచేసిన రెండు రిట్ పిటిషన్లను కూడా రేపు విచారణకు పెట్టాలని కోర్టు ఆదేశించింది.

1971 ఆగస్టు 12 గురువారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర శ్రావణ బహుళ షష్ఠి
షష్ఠి: ఉ॥ 7–39 సప్తమి: తె॥ 5–23 అశ్వని: పా॥ 5–51
వర్జ్యం: ప॥ 2–07 నుంచి 3–34 వరకు
" రా॥ 2–56 " 4–27 "

1971 ఆగస్టు 13 శుక్రవారం
శ్రీ విరోధికృతు నామ సంవత్సర శ్రావణ బహుళ అష్టమి
అష్టమి: రా॥ 3–34 భరణి: పా॥ 4–34
వర్జ్యం: తె॥ 4–09 నుంచి 5–42 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

## అతివృష్టి, అనావృష్టి

దేశంలో ఈనాడు ఉత్తరాది రాష్ట్రాలు ఒక విధమైన ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కొంటుండగా, దక్షిణాది రాష్ట్రాలు మరొక విధమైన ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కొంటున్నాయి. ఉత్తరభారతాన్ని అతివృష్టి ముంచెత్తుతున్నది. అదేసమయంలో దక్షిణాన అనావృష్టి విలయతాండవం చేస్తున్నది.

ఇండియావంటి సువిశాల దేశంలో ఒకే సమయంలో ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలు తలెత్తిందడంలో ఆశ్చర్యంలేదు, పైగా ఈవైపరీత్యాలు మనకు కొత్తకూడా కాదు. ఏటేటా సంభవిస్తున్నట్టివే ఒకేసారి ఒకచోట అతివృష్టి, మరొకచోట అనావృష్టి; ఒకేచోట ఒకసారి అతివృష్టి, మరొకసారి అనావృష్టి-ఇవి మనకు పరిచితమైనవే.

బీహార్‌లో అయిదేళ్ళ క్రిందట కనివిని ఎరుగనంతటి అనావృష్టి సంభవించింది ఘోరమైన క్షామం ఏర్పడింది అదే బీహారులో ఈనాడు విస్తారమైన భూభాగంలో వరదలు వచ్చాయి. విశేషంగా ప్రాణనష్టం జరిగింది. కొన్ని లక్షలమంది నిరాశ్రయులయ్యారు. కొన్ని కోట్లమంది వరదల దెబ్బకు లోనయ్యారు కొన్ని వందల కోట్ల రూపాయల మేరకు పంటలు నష్టమైనాయి గ్రామాలకు గ్రామాలే ద్వీపాలుగా మారిపోయాయి. పశునష్టం కూడా విపరీతంగా జరిగింది. బీహార్‌లో జరిగినంతగా కాకపోయినా, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒరిస్సావంటి రాష్ట్రాలలో కూడా అతివృష్టి బాధ విశేషంగానే వున్నది.

దాదాపు ప్రతి యేడాది ఇదే పరిస్థితి ఏర్పడుతున్నా, వరదల నిరోధానికి సమగ్రమైన చర్యలను మన ప్రభుత్వాలు గైకొనక పోవడం విచారకరం. ఏడాదికి సగటున నూరు కోట్ల రూపాయల మేరకు వరదలపల్ల నష్టం సంభవిస్తున్నదని అంచనా. వరదలనుంచి జనపదాలను కాపాడ్డానికి 1954 నుంచి ప్రయత్నాలు జరుగుతూనే వున్నాయిగాని, ఆ ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించలేదని ఇప్పటి పరిస్థితివల్ల భావించవలసి వస్తున్నది.

మొత్తం వెయ్యి కోట్ల రూపాయలైనా ఖర్చుపెట్టి పనులు చేయించనిదే వరదల నష్టాలను పూర్తిగా కాకపోయినా, చాలవరకు నివారించడం సాధ్యంకాదని నిపుణులు అంచనా వేస్తున్నారు. కాని, ఇప్పుడు పంచవర్ష ప్రణాళికలో ఇందుకోసం చేస్తున్న ఖర్చును చూడగా మరొక పది ప్రణాళికలలోనైనా వరదల శాశ్వత నివారణను సాధించగలమా అని సందేహం కలుగుతున్నది. దేశానికి ఏటేటా కలుగుతున్న అపార నష్టాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు మరింత చురుకుగా శాశ్వత నివారణ చర్యలను అమలుచేయవలసిన అవసరం గోచరించక మానదు

ఉత్తరాదిన ఈ ఏడాది వరదల బాధ ఏర్పడగా దక్షిణాదిన దుర్భిక్ష బాధ ఏర్పడింది. వరదలవలెనే అనావృష్టి కూడా ప్రకృతి వైపరీత్యం కనుక దాన్ని అరికట్టడం మానవుని చేతిలో లేని పనేకాని, దాన్ని ఎదుర్కొనడానికి వీలైనన్ని ఉపాయాలను అన్వేషించకతప్పదు

ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంవత్సరం తీవ్రమైన అనావృష్టి ఏర్పడింది డెల్టా జిల్లాలు, మెట్ట జిల్లాలు అనే భేదం లేకుండా అన్ని ప్రాంతాలలోను దుర్భిక్షం నెలకొన్నది ఇది కూడా మనకు కొత్తకాదు తరచుగా సంభవిస్తున్నట్టిదే ఒక ఏడాది కాకపోతే మరొక ఏడాది అయినా దుర్భిక్షం బాధ తప్పడంలేదు

అయినప్పుడు దీని శాశ్వత నివారణోపాయాన్ని ఈసరికే ఆలోచించి తగు పథకాలను అమలుజరిపి వుండవలసింది. కొన్నేళ్ల క్రిందట దక్షిణాది రాష్ట్రాలన్నిటిలోను ఏకఖండంగావున్న దుర్భిక్ష ప్రాంతాలకు ఒక సమగ్ర పథకాన్ని అమలుచేయాలన్న ఆలోచన ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కలిగింది. ఇప్పుడు ఆ ఆలోచన ఏ దశలో వున్నదో తెలియదు ఈఏడాది ఆంధ్రప్రదేశ్‌లో వలెనే మైసూరు, మహారాష్ట్రాలలో కూడా దుర్భిక్షం తాండవిస్తున్నది. అందువల్ల పూర్వపు సమగ్ర పథకం అన్న చనలను పునరుద్ధరించడం అవసరంగా తోస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు ఈ ఏడాది తక్షణ సహాయ చర్యలకుగాను రెండు కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించినట్టు మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ప్రకటించారు. ఇది ఏ మాత్రం చాలదని వేరే చెప్పనక్కర లేదు. ముఖ్యమంత్రి గురువారం నాడు ఢిల్లీ వెళ్ళి కేంద్రంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న దుర్భిక్ష స్థితిని గురించి చర్చిస్తారని, పది కోట్లు సహాయం కోరనున్నారని తెలుస్తున్నది బంగ్లాదేశ్ శరణార్థులపై వ్యయం దృష్ట్యా, బీహార్ మొదలైన వరదబాధిత రాష్ట్రాలకు చేయవలసిన సహాయందృష్ట్యా కేంద్రం ఇబ్బందులు కేంద్రానికి వున్నప్పటికి ఆంధ్రప్రదేశ్‌కు చేయవలసిన సహాయం విషయం కూడా సానుభూతితో పరిశీలించగలదని ఆశించవచ్చు. లేకపోతే రాష్ట్రం తనంతటతాను ప్రస్తుతపు గడ్డు పరిస్థితినుంచి బయటపడడం కష్టం.

దుర్భిక్ష ప్రాంతాలకు తక్షణ సహాయంతోపాటు శాశ్వత పథకాలను అమలు చేసే విషయం కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలి. భూగర్భ జల నిధులను వెలికి తీసి మెట్ట ప్రాంతాలకు నీటి వనరులను కల్పించడం గురించి మాటలు వినవచ్చినంతగా చేతలు కనబడవు. యుద్ధప్రాతిపదికపై ఈ కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు గాని ఈ సమస్యనుంచి రాష్ట్రానికి విముక్తి లేదు.

---

బెంగళూరులో ఒక వార్తా పత్రికకు చెందిన వ్యాన్ ఆగస్టు 11 వ తేదీన ప్యాసింజర్ బస్సుతో ఢీకొనగా డ్రయివర్ మరణించినట్టు, ఇద్దరు జర్నలిస్టులు గాయపడినట్టు తెలుస్తున్నది.

# షేక్ రహమాన్ భవిష్యత్తుపట్ల ఈజిప్టు అధికార పత్రిక ఆందోళన

## మిలిటరీ కోర్టు విచారణవల్ల జాతీయ సమైక్యం సాధ్యంకాదని "అల్ అహ్రామ్" తీవ్ర హెచ్చరిక

కయిరో, ఆగస్టు 11—

బంగ్లాదేశ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్‌ను మిలిటరీ కోర్టులో విచారణ జరపడానికి పాకిస్తాన్ తీసికున్న నిర్ణయాన్ని నిన్న యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ తీవ్రంగా గర్హించింది.

అధికార విధానాలను ప్రతిపరించే "అల్ అహ్రామ్" పత్రిక తన సంపాదకీయంలో ఇలా పేర్కొన్నది:

"మిలిటరీ లేదా రహస్య విచారణల ద్వారా జాతీయ సమైక్యాన్ని సాధించడం అసంభవం. విరసుకి పాలనకింద మెజారిటీ ద్వారా దాన్ని పరిరక్షించడం కూడా అసాధ్యం. ఈ విషయాన్ని పాకిస్తాన్ గుర్తించడం అవసరం.

"తూర్పు పాకిస్తాన్‌లో మార్చి నెలలో సంభవించిన సంఘటనలనుంచి నేర్చుకొన్న గుణపాఠాలు ఇందుకు నిదర్శనాలు. వేలాది పౌరులను హతమార్చినప్పటికీ పరిస్థితి మారలేదు. అంతేకాకుండా జాతీయ సమైక్య వ్యవస్థలో పెద్ద అఖాతం ఏర్పడింది హత్యాకాండవల్ల ప్రజల మనస్సులలో కలిగిన తీవ్ర భయసందేహాలను తొలగించడంద్వారా ఈ అఖాతాన్ని నిర్మూలించడానికి పెక్కు సంవత్సరాలు చిత్తశుద్ధితో నిరంతరకృషి జరగవలసి వుంటుంది."

తూర్పుబెంగాల్ పరిణామాలవల్ల ఈజిప్టు అధికారవర్గత తన దృఢాభిప్రాయాన్ని ప్రకటించడం ఇదే ప్రథమం. తూర్పుబెంగాల్ ప్రజలపై పాకిస్తాన్ సైన్యం జరిపిన హత్యాకాండను ఈజిప్టు ఇంత నిశితంగా విమర్శించడం ఇప్పటివరకు జరగలేదు.

ఈజిప్టు పత్రిక ఇంకా ఇలా హెచ్చరించింది:

"షేక్ ముజిబుర్ రహమాన్ భవిష్యత్తుపట్ల ఆసక్తి ప్రదర్శించడం పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసికొనడం కాని, వేర్పాటువాదోద్యమానికి బలపరచడంకాని కాబోదు. ఈ రెండు విధానాలు మేము స్పష్టంగా, సందేహరహితంగా విరసించినట్టివే.

"పాకిస్తాన్‌లోని తూర్పు, పశ్చిమ ప్రాంతాలలో జాతీయ సమైక్యాన్ని పరిరక్షించడానికి దోహదం చేయగలమన్న సమ్మకంతోనే మేము ఈ సమస్యపై ఆసక్తి వహిస్తున్నాము. పాకిస్తాన్‌లోని రెండు ప్రాంతాల ప్రజలు, వారి నాయకత్వాల విశిష్టమైన ఆశయాలను ప్రతి ఫలించి నప్పుడే జాతీయ సమైక్యం పటిష్టం కాగలదు."

"తూర్పు బెంగాల్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడడం అవసరం. జాతీయ సమైక్యాన్ని పరిరక్షించడంలో పాకిస్తాన్ ప్రభుత్వానికి ఎంత బాధ్యతవుందో హింసాయుత విధానాలనుగాని, దురభిమానపూరితమైన పద్ధతులను గాని అవలంబించకుండా ముజిబుర్ రహమాన్ నాయకత్వం వహించిన తూర్పు పాకిస్తాన్ ప్రజలలో అధికసంఖ్యాకులకు న్యాయమైన పరిష్కారాన్ని కనుగొనడంలో కూడా దాని అంతరార్థత వుంది.

"ముజిబుర్ రహమాన్‌ను మిలిటరీ కోర్టు ముందు పెట్టి రహస్యంగా విచారణ జరిపించగలనని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించిన తర్వాత ఆయనకు ఏగతి పట్టనున్నదో అని మొత్తం ప్రపంచం వ్యధాపూరితమైన శ్రద్ధతో గమనిస్తున్నది."

### అమెరికన్ సెనెటర్ విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 11 — తూర్పుబెంగాల్‌లో నిషేధించిన అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్ పట్ల కరుణాపూరితమైన వైఖరిని అవలంబించగలరన్న తమ ఆశాభావాన్ని పాకిస్తాన్‌కు తెలియపరచవలసిందిగా నిన్న పదకొండుమంది అమెరికా సెనెటర్లు తమ విదేశాంగశాఖను కోరారు.

ఇట్టి విజ్ఞప్తి చేసిన, సెనెటర్లలో విదేశ వ్యవహారాల కమిటీ డెమొక్రాటిక్ అధ్యక్షుడు శ్రీ విలియం ఫుల్ బ్రైట్ కూడా వున్నారు.

### ప్రపంచ న్యాయవేత్తల సంఘం నిరసన

జినీవా, ఆగస్టు 11 — తూర్పు బెంగాలీ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్‌ను మిలిటరీ కోర్టులో రహస్యంగా విచారణ జరపడానికి నిశ్చయించినందుకు అంతర్జాతీయ న్యాయవేత్తల సంఘం నిన్న పాకిస్తాన్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌కు నిరసన తెలియజేసింది.

రహస్య విచారణ న్యాయం వల్ల అవధారం కాగలదని ఈ సంఘానికి ప్రధాన కార్యదర్శిగా వున్న బ్రిటిష్ న్యాయశాస్త్రవేత్త ఒక కేబుల్‌లో హెచ్చరించారు.

### ఢాకాలో పాకిస్తాన్ సైన్యంచే సాక్షుల సేకరణ

ముజిబ్‌నగర్, ఆగస్టు 11— "బంగ్లా బంధు" షేక్ ముజిబుర్ రహమాన్‌పై విచారణగా చెప్పబడుతున్న కోర్టు వ్యవహారానికి సాక్ష్యాన్ని సేకరించి, సాక్షులను సమీకరించే లక్ష్యంతో ఢాకాలో పాకిస్తాన్ సైనిక గూఢచారి సంస్థ వర్యవేక్షణలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు ఢాకా పత్రికా కథనం తెలియజేశారు.

సైనికుల దారినుంచి తప్పించుకొనగలిగిన ఒక జర్నలిస్టు ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కడదిన నెలరోజులుగా మ్యాప్‌లా అధికారులు ఢాకా జర్నలిస్టుల నుంచి విరుద్ధంగా సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నిస్తున్నారని షేక్‌కు వ్యతిరేకంగా కొన్ని దొంగ దాక్యుమెంట్లను సృష్టించి వాటిపై సంతకాలు కూడా బనవంతంగా పెట్టించుకున్నారని తెలియజేశారు.

### షేక్‌రహమాన్ అభిమానులైన లాయర్ల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11— నేడు పశ్చిమ పాకిస్తాన్‌లో మిలిటరీకోర్టు విచారణను ఎదుర్కొనబోతున్న షేక్ ముజిబుర్‌రహమాన్ అభిమానులైన లాయర్లు సంస్థ ప్రకటన చేస్తూ, న్యాయ సంబంధమైన సలహాలను పొందడానికి బంగ్లా నాయకునికి లవలేశం కూడా సౌకర్యం కల్పించలేదని ప్రకటించినట్టు పి. టి. ఐ. వెల్లడించింది.

షేక్‌తో అధికార వర్గాలద్వారా సమాలోచనలు జరపడానికి తాము చేసిన ప్రయత్నాలు ఫలమైనట్లు లాయర్లు "లండన్ టైమ్సు" పత్రికకు పంపిన ఒక లేఖలో తెలియజేశారు.

మూడు వారాల క్రితం వరకు శ్రీ రహమాన్‌పై నేరారోపణ పత్రాన్ని తయారు చేయడం జరగలేదని, ఆయన ఎక్కడి వున్నదీ కనుగొనడమే అసాధ్యంగా పరిణమించిందని వారు వెల్లడించారు.

షేక్‌పై సక్రమ విచారణ జరగడానికి అవకాశాలు వున్నట్లుగా తాము భావించడం లేదని వారు ప్రకటించారు.

తుదిక్షణంలోనైనా తమపై ఖరిని మార్చుకోవలసిందిగా పాకిస్తాన్ సైనిక పాలకులకు వారు విజ్ఞప్తిచేశారు.

## కెనడాచే ఇండియాకు 7.50 కోట్ల ఋణం

అట్లావా, ఆగస్టు 11 — కెనడా యంత్రాలు, సర్వీసెస్ కనుక్కొనే నిమిత్తం ఇండియాకు 7.5 కోట్ల రూపాయల ఋణం ఇవ్వనున్నట్లు కెనడా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ప్రకటించింది.

ప్రభుత్వరంగం, ప్రయివేట్ రంగాలలోని కొనుగోలుదారులకు ఈ ఋణం క్రింద ఋణ సౌకర్యం కల్పిస్తారు. కొంత భాగం ఇండియాలో విమానాశ్రయం విస్తరణ కార్యక్రమానికి వినియోగిస్తారు.

ఈ సంవత్సరం ఇండియాకు కెనడా ఇస్తున్న అభివృద్ధి ఋణాలలో ఇది మూడవది.

## పాకిస్తాన్‌కు డెన్మార్క్ సహాయం నిలుపుదల

### తూర్పుబెంగాల్‌లో పరిస్థితి కారణంగా

హోపెన్‌హాగన్, ఆగస్టు 11— పాకిస్తాన్‌కు ఇకనుంచి సహాయం నిలుపుదల చేయాలని డెన్మార్క్ నిర్ణయించింది.

తూర్పుపాకిస్తాన్‌లో పరిస్థితి అక్కడి అభివృద్ధిపథకాలు చేపట్టడానికి వీలులేకుండా వున్నందువల్ల ఈ నిర్ణయం గైకొన్నట్లు అభివృద్ధి సహాయం వ్యవహారాలు చూసే మంత్రి హెల్వెగ్ పీటర్సన్ నిన్న ప్రకటించాడు.

ఈ నిర్ణయం వల్ల పాకిస్తాన్‌కు 17 కోట్ల 71 లక్షల రూపాయల మేరకు సహాయాన్ని నిలిపివేసినట్లు పీటర్సన్ తెలియజేశాడు.

## ఇండో-సోవియెట్ స్నేహ ఒప్పందం

### పాకిస్తాన్ మాజీ మంత్రి భుట్టో విమర్శ

కరాచీ, ఆగస్టు 11— ఇండియాతో సోవియెట్ యూనియన్ "దురాక్రమణ ఒప్పందం" కుదుర్చుకున్నదని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు జుల్ ఎ భుట్టో నిశితంగా విమర్శించారు.

అండ్రీగ్రోమికో, స్వర్ణసింగ్‌లు సంతకాలు చేసిన ఒప్పందం పాకిస్తాన్, చైనాలపై దురాక్రమణ ప్రారంభించడానికి ఇండియాకు అవకాశమిచ్చేదని ఆయన ఆరోపించారు.

పశ్చిమ ఆసియాలో తమ విదేశాంగ విధానం విఫలం కావడంతో క్రెమ్లిన్ ఇప్పుడు తన దృష్టిని భారత ఉపఖండంపై కేంద్రీకరించినదని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ-క్రెమ్లిన్ సంబంధాలలో వచ్చిన కొత్త పరిణామాల దృష్ట్యా పాకిస్తాన్ తన విదేశాంగ విధానాన్ని పునఃపరిశీలించాలని భుట్టో కోరారు.

---

తూర్పు బెంగాల్‌నుంచి వచ్చిన కాందిశీకులకోసం భారత ప్రభుత్వానికి సహాయం అందజేయాలని మెడగాస్కర్ నిర్ణయించినట్టు నిన్న ఆనవారివేళ్లో ప్రకటించారు.

## "ఆసియా సంక్షోభంలో నూతన శక్తి అవతరణ"

### ఇండో - సోవియెట్ ఒడంబడికపై జపాన్ విదేశాంగవర్గాల వ్యాఖ్య

టోక్యో, ఆగస్టు 11—

ఇండియా-సోవియెట్‌ల మధ్య కుదిరిన శాంతి, మైత్రి, సహకారం, ఒడంబడిక ఆసియా ఉద్రిక్త పరిస్థితులలో "నూతన శక్తి"ని ప్రవేశపెట్టవచ్చునని జపాన్ విదేశాంగ శాఖ వర్గాలు భావిస్తున్నాయి.

ఈ అభిప్రాయాన్ని నిన్న జపాన్ వార్తా సంస్థ "క్యోదో" ప్రకటించింది

విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు ఇలా వ్యాఖ్యానించారు:- "పాకిస్తాన్, చైనా ప్రజా రిపబ్లిక్‌ల మధ్య సన్నిహిత సంబంధాలకు ప్రతిగా సోవియెట్ యూనియన్‌తో కలిసి ఈ ఒడంబడిక కుదుర్చుకోవడం ద్వారా ఇండియా, తాను అలీన విధానం నుంచి ప్రక్కకు మళ్లిందన్న విమర్శను తప్పించుకోలేదు"

ఇలాంటి అభిప్రాయాన్ని ప్రసిద్ధపత్రిక "యోమీరీషింబున్" కూడా వెలిబుచ్చింది.

అయితే ఈ వ్యాఖ్యలు విదేశీ విలేకరులకు అందుబాటులో లేవు. విదేశాంగశాఖ ప్రధాన ప్రతినిధి పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, "కేవలం ఇండియా, రష్యాల మధ్య వ్యవహారం ఇది. మేము వ్యాఖ్య వింపే స్థితిలో లేము" అన్నారు.

ఏమైనా, పేర్లు తెలియని విదేశాంగ శాఖ వర్గాలు మాత్రం "పాకిస్తాన్‌తో ఘర్షణలో ఇండియా మానసికంగా సోవియెట్ యూనియన్‌పైనే ఆధారపడడానికి నిర్ణయించుకొన్నదని ఒడంబడిక స్పష్టంగా సూచించుతున్నది"ని చెప్పినట్టు క్యోదో తెలిపింది.

### రష్యా, చైనాలు రంగంలోకిదిగే సూచన

ఇండియా-పాకిస్తాన్ సరిహద్దు సంక్షోభం సోవియెట్ యూనియన్, చైనా రిపబ్లిక్‌ల జోక్యంతో సరికొత్తదశలో ప్రవేశించవచ్చునన్న భయం ఈ వర్గాలు వ్యక్తం చేశాయి.

ఇండియా తన అలీనవిధానానికి స్వస్తి చెప్పుకున్నదని ప్రపంచదేశాలు భావించవచ్చునని, ఇప్పటివరకు అంతర్జాతీయంగా ఇండియాకు వున్నపలుకుబడి బాగా తగ్గిపోవచ్చునని ఈ వర్గాలు పూహిస్తున్నాయి.

"ఈ ఒడంబడిక ఈ దశలో ఇండియా ఇరుగు పొరుగుదేశాలలో ఆందోళన కలిగించుతుంది. పాకిస్తాన్‌తో పోల్చితే ఇండియా మిన్నగా కనిపించవచ్చు"ని ఈ వర్గాలు చెప్పినట్టు "షింబున్" వ్రాసింది.

### చైనా పాత్ర

ఇండో-సోవియెట్ ఒడంబడిక ఫలితంగా ఈ ప్రాంతంలో చైనా రాజకీయ కార్యకలాపాలు మరింత ఉధృతం కావచ్చునని ఇక్కడ దౌత్యవర్గాలు భావిస్తున్నాయి.

చైనా ఈ ప్రాంతంలోని కొన్ని దేశాలను దగరకు చేరతీయవచ్చునని, ముఖ్యంగా ఇండోనీసియాను చేరదీయవచ్చునని, ఇందుకై దానితో సాధారణ సంబంధాల పునరుద్ధరణ జరగవచ్చునని అనుకుంటున్నాడు. ఆ విధముగా ఈ ప్రాంతంలో ఇండియా, రష్యాలను వేరుపరచే రాజకీయ వ్యూహం చైనా పన్నవచ్చునని భావిస్తున్నాడు.

### బ్రిటిష్ పత్రికల ధోరణి

ఇండో-సోవియెట్ ఒడంబడికపై బ్రిటన్‌లోని పత్రికలు సకాలంలో వ్యాఖ్యలు చేశాయి. అయితే ఏ పత్రికా, ఇండియా సహనం కోల్పోయేటంతవరకు ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌కు ఎక్కువ రాయితీలు మంజూరు ఇచ్చిన ఫలితమే ఈ ఒడంబడిక అని వ్రాయలేదు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సప్లయి వల్లనే ఈ సంధి కుదిరినదని చెప్పలేదు.

"టైమ్స్" పత్రిక ఒడంబడిక పూర్తిగా విస్మయ కారణంకాదు అని చెప్పగా, "డైలీ టెలిగ్రాఫ్" పత్రిక "ఐయటి ప్రవర్తనానికి ఈ సంధి పూర్తిగా ఆశ్చర్యం" కలిగించినట్టు వ్రాసింది.

"టెలిగ్రాఫ్" పత్రిక ఈ సంధిని "రక్షణ ఒడంబడిక"గా పేర్కొన్నది.

ప్రపంచ సైనిక శక్తిగా అవతరిస్తున్న సోవియెట్ ఎంతవేగంగా ఒడంబడికలు కుదుర్చుకుంటున్నదో ఈజిప్టు, ఇండియాలతో కుదిరిన సంధులు రుజువు చేస్తున్నాయని వ్రాసింది.

ఇక ఇండియాకు సంబంధించినంతవరకు ఇండియా అలీన విధానం "కేవలం ఒక ఫార్సు"గా ఈ ఒడంబడిక మార్చివేసినదని కన్సర్వేటివ్ పత్రిక వ్రాసింది.

### రష్యన్ పత్రికలలో సంధికి ప్రాముఖ్యం

ఇండో-సోవియెట్ ఒడంబడిక పూర్తి పాఠాన్ని ప్రావ్దా, తదితర ప్రధాన మాస్కో పత్రికలన్నీ మొదటి పేజీలో ప్రముఖంగా ప్రచురించాయి.

ఒడంబడికపై సంతకాలు జరిగిన తరువాత సోవియెట్, ఇండియా విదేశాంగ మంత్రులు చేసిన ప్రసంగాలను లోపలి పేజీలో ప్రచురించాయి.

నిన్న ఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధి బహిరంగసభలో ఇచ్చిన ఉపన్యాసం భాగాలను ప్రావ్దా ప్రచురించింది.

### సోవియెట్ మంత్రి మండలి ఆమోదం

ఇండో-సోవియెట్ ఒడంబడికను నిన్న సోవియెట్ మంత్రి మండలి ఆమోదించినట్టు టాస్ పేర్కొన్నది.

తరువాత ఈ సంధిని ధృవీకరణకై సుప్రీం సోవియెట్ ప్రెసీడియంకు పంపారు. ప్రెసీడియం పరిశీలన అనంతరం అది సుప్రీం సోవియెట్ విదేశాంగ వ్యవహారాల కమిషన్‌కు నివేదించింది.

### యుగోస్లావియా ఆసక్తి

ఇండో-సోవియెట్ సంధిపట్ల యుగోస్లావియా "అమితమైన ఆసక్తి" కనపరిచింది.

ఇండియా అలీన విధానాన్ని సోవియెట్ ఆమోదించినట్టు అర్థమవుతున్నదని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానించాయి.

## బంగ్లాదేశ్ ప్రజలకు ఇతోధిక సహాయం

### ఎడ్వర్డు కెనెడీకి రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుని విజ్ఞప్తి

బావగాన్ (24 పరగణాలు), ఆగస్టు 11 — బంగ్లాదేశ్ ప్రజలకు ఇతోధికంగా సహాయం చేయవలసిందిగా సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీకి బంగ్లాదేశ్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ అబ్దుర్‌హక్ విజ్ఞప్తిచేశారు.

కాందిశీక శిబిరాలు సందర్శించి కలకత్తా బయలుదేరే ముందు రాబర్టు కెనెడీకి డాక్టర్ హక్ సమర్పించిన మెమొరాండంలో ఇలా పేర్కొన్నారు:

"కొన్ని వందల చదరపుమైళ్ళ ప్రాంతంలో చెదరిపోయిన లక్షలాది ప్రజలకు ఇప్పటికీ ఎర్పాటు పాకిస్తాన్ సాయుధ దళాలనుంచి విమోచన లభించింది. అయితే డాక్టర్లు, మందుల కొరతవల్ల వ్యాధులకు గురియైన వారు మరణించే దశలో వున్నారు.

"ఈ పరిస్థితులలో బంగ్లాదేశ్ రెడ్‌క్రాస్ సంఘం ఎమి చేయగలో తెలియరంలేదు. ఈ సంస్థకు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ గుర్తింపు లభించలేదు. ఇండియాలో వున్న 80 లక్షలమంది కాందిశీకుల తరపున మానవతా దృష్టితో సహాయం చేయవలసిందిగా కోరుతున్నాము."

### ఎడ్వర్డు కెనెడీకి కాందిశీకుల స్వాగతం

బోయిరా, (24 పరగణాలు), ఆగస్టు 11— అమెరికా సెనెటర్ ఎడ్వర్డు కెనెడీ ఇక్కడి కాందిశీక శిబిరాలు సందర్శించడానికి వచ్చినపుడు ఆయనను కాందిశీకులు ఘనంగా స్వాగతం చెప్పారు.

తమ స్థితిగతులను స్వయంగా చూడడానికి వచ్చినందుకు ఆయనకు కాందిశీకులు కృతజ్ఞత తెలియచేశారు.

### బంగ్లాదేశ్ శరణార్థి విజ్ఞప్తి

బంగ్లాదేశ్ ముక్తివాహినికి ఆయుధాల సరఫరాను ఏర్పాట్లు చేయవలసిందిగా ఎడ్వర్డు కెనెడీకి బంగ్లాదేశ్ శరణార్థి ఒకరు విజ్ఞప్తిచేశాడు.

### ఎడ్వర్డు కెనెడీ కలకత్తా పునరాగమనం

24 పరగణాల జిల్లాలో కాందిశీక శిబిరాలను సందర్శించిన ఎడ్వర్డు కెనెడీ నిన్న సాయంత్రం కలకత్తా తిరిగి వచ్చారు.

## ఇండో-సోవియెట్ మైత్రి ఒప్పందం

### శ్రీ నిజలింగప్ప హర్షం

బెంగుళూరు, ఆగస్టు 11— ఇండో-సోవియెట్ మైత్రి ఒప్పందంపై పాత కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప వ్యాఖ్యానిస్తూ "అవధరో వున్న మిత్రులు కలిసారు." అని అన్నారు.

ఆయన నేడిక్కడి పత్రికలవారితో మాట్లాడుతూ, చైనాతో సహా ఇతర దేశాలతో కూడా ఇండియా అట్టి ఒప్పందాలు చేసుకొనడానికి తాను సుముఖుడనని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌లో జాతి హత్యాకాండను అమెరికా సమర్థిస్తున్నందుకు ఆయన విమర్శించారు.

కొంతమంది పాత కాంగ్రెసు నాయకులు సోషలిస్టు పార్టీలో చేరవచ్చునని పత్రికలలో వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ, "మా మిత్రులందరూ చేరినా నేను మాత్రం చేరను" అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

ఢిల్లీలో జరిగిన కొత్త కాంగ్రెసు ప్రదర్శన వ్యక్తి పూజకు తార్కాణమనీ, అది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన అన్నారు.

## టెలివిజన్ కార్యక్రమాలు

### అధికార పక్షానికి ఎటి ప్రాముఖ్యం ఇవ్వడంలేదని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11— టెలివిజన్ కార్యక్రమాలలో అధికార పక్షానికి ఎటి ప్రాధాన్యం ఇవ్వడంలేదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ పార్లమెంటులో చెప్పారు.

అంతకుముందు శ్రీ ఎస్. ఇ. హారో అడిగిన ప్రశ్నకు రేడియో సమాచార శాఖ మంత్రిణి శ్రీమతి నందిని సత్పతి సమాధానమిస్తూ తమ అభిప్రాయాలను టెలివిజన్ ద్వారా చెప్పడానికి రాజకీయ పక్షాలకు అవకాశమిచ్చే ప్రతిపాదన ఏదీ లేదని తెలియజేశారు.

దేశంలో రాజకీయ పర్యవసానాలు అంశాలపై కొన్ని విషయాలను తొలగించి అలిండియా రేడియో, టెలివిజన్‌లో రాజకీయ పక్షాలకు కొంత వ్యవధి కేటాయించే సమస్యపై ప్రభుత్వం ఎటి విధానానికి రాలేదని ఆమె చెప్పారు.

విభిన్న రాజకీయ పక్షాల అభిప్రాయాలకు వ్యాఖ్యానం, చర్చల ద్వారా ఆలిండియా రేడియో, టెలివిజన్‌ల ద్వారా ప్రసారం చేయనున్నట్టు శ్రీమతి సత్పతి చెప్పారు.

రాజకీయాలకు, రాజకీయపక్షాలకు టెలివిజన్‌ను దూరంగా వుంచాలన్న ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలనలో కలదా? అని ఒక సభ్యుడు ప్రశ్నించారు.

అది ఒక నూతన మార్గమేనని శ్రీమతి సత్పతి అంగీకరించారు. అయితే, టెలివిజన్‌లో అధికార పక్షానికి అనవసర ప్రాధాన్య మివ్వడంలేదని ప్రధాని చెప్పారు.

## జీవనక్షేత్రం

### ఇంటర్ తప్పిన విద్యార్థులన్నితి

ఇంటర్‌మీడియట్ పరీక్ష తప్పినోయిన విద్యార్థుల పరిస్థితి చాలా అయోమయంగా వున్నది. తిరిగి పరీక్షకు కూర్చుందామంటే పరీక్ష నెపెంబరులో వుంటుందో, అక్టోబరులో వుంటుందో తెలియకుండా వున్నది. ఏ గ్రూపుకు ఎంత ఫీజుకూడా ఎవరు చెప్పలేకుండా వున్నారు. మూడు పార్టులలో తప్పిపోయిన విద్యార్థులు తిరిగి మొదటం పార్టు కే పరీక్షకు కూర్చోవాలో లేక ఆ పార్టులో తప్పిన సబ్జెక్టు మాత్రమే కూర్చుంటే సరిపోతుందో అన్న విషయంలో ఇంతవరకు బోర్డువారి నుంచి కళాశాలలకు ఎటువంటి వర్తమానం అందలేదు.

ఏ తేదీ లోపున పరీక్ష ఫుల్కం చెల్లించవలెనో కూడా తాజా సమాచారం ఎవరు ఇవ్వలేకపోతున్నారు ఏయే కేంద్రాలలో మధ్యంతరం పరీక్షలను

# "ప్రాథమిక స్వత్వాలను, ఆస్తిహక్కును రద్దుచేసే ప్రసక్తిలేదు" - ప్రధాని హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

ఆస్తి హక్కుతో సహా, ప్రాథమిక హక్కులను వేటినీ రద్దు చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజ్యసభకు హామీ యిచ్చారు.

అలాగే మైనారిటీల హక్కులను గుండి చేసే సమస్యలేదని కూడా ఆమె అన్నారు.

24 వ రాజ్యాంగ సవరణ (1971) బిల్లుపై చర్చ సందర్భంగా మధ్యలో జోక్యం కల్పించుకుంటూ శ్రీమతి ఇందిరా గాంధి పై ప్రకటనచేశారు. తమ పార్టీ (అధికార కాంగ్రెస్) ఆస్తిహక్కుకు వ్యతిరేకికాదని ఆమె స్పష్టంచేశారు.

వ్యక్తి ఆస్తి దేశ ప్రయోజనాలకు ప్రతిబంధకం అయినప్పుడు మాత్రమే ఆస్తి స్వాధీనం సమస్య ఉత్పన్నంకాగలదని, ఆమె చెప్పారు.

ఈ బిల్లును ఆమోదించితే ప్రతి వారు తమ ఆస్తులు కొల్పోతారని కొన్ని ప్రతిపక్షాలు చేసే ప్రచారం బాగా తప్పు ధోరణి అని శ్రీమతి గాంధి అన్నారు.

ప్రతిపక్షం ప్రచారం చిత్రించుతున్న పద్ధతిలో "మేము ఎవరి ఆస్తిని ముట్టుకోబోవటం లేదు" అని ఆమె స్పష్టీకరించారు.

ప్రభుత్వం కోరుతున్నదిల్లా, దేశంలోని పౌరులందరికీ న్యాయం చేకూరాలనేనని శ్రీమతి గాంధి అన్నారు.

రాజ్యాంగ సవరణ ఉద్దేశం, రాజ్యాంగాన్ని పటిష్టంచేయడమేగాని, దానిని బలహీనపరచడానికి ఉద్దేశించినది కాదని శ్రీమతి గాంధి అన్నారు.

రాజ్యాంగం బలపడడం ద్వారా ప్రజాస్వామ్యం బలపడుతుంది. తద్వారా పార్లమెంటుపై ప్రజల విశ్వాసం బలపడుతుందని అన్నారు.

ప్రాథమిక హక్కులను పరిరక్షించాలన్న ప్రభుత్వం కృతనిశ్చయం గురించి ఏ ఒక్కరు ఎటి అనుమానాలు, అపోహలు పెట్టుకొనక్కర లేదని శ్రీమతి గాంధి అన్నారు.

### కొరుల సమస్య

ఈ బిల్లువల్ల పార్లమెంటుకు, న్యాయస్థానాలకు, పార్లమెంటుకు, రాజ్యాంగానికి మధ్య ఘర్షణవస్తుం దన్నవాదనను ఆమె నిరాకరించారు.

ఈ బిల్లు కేవలం పార్లమెంటుకు రాజ్యాంగాన్ని సవరించే అధికారం కావాలని మాత్రమే కోరుతున్నదని ఆమె చెప్పారు.

అయితే గోలక్‌నాథ్ కేసులో సుప్రీం కోర్టు అలాంటి తీర్పు ఇవ్వకపోతే ఈ బిల్లు అవసరమే వుండేది కాదని ఆమె వివరించారు.

ఈ బిల్లు ద్వారా "మనం రాజ్యాంగాన్ని సవరించే హక్కును ప్రజలకు ఇస్తున్నాం" అని ఆమె అన్నారు.

## మంచినీరు కడవ పావలా

గుల్బర్గా, ఆగస్టు 10 — అఫ్జల్‌పూర్ తాలూకా బిల్లర్గి గ్రామంలో త్రాగేనీరు కడవ 25 పైసల వంకున అమ్ముతున్నారు.

తాలూకా మొత్తం దుర్భిక్షం తాండవిస్తున్నదని, పెక్కు గ్రామాలలో మంచినీటి బావులు పూర్తిగా ఎండి పోయినవని జిల్లా సస్యకాదు రైతుల, వ్యవసాయ కూలీల సంఘం అధ్యక్షులు శ్రీ జి.ఎస్. పాటిల్ తెలిపారు.

సహాయక చర్యలు గైకొనలేదని ఆయన విమర్శించారు.

## మాంచెస్టర్ టెస్ట్ డ్రా

### వర్షంవల్ల ఆఖరురోజు ఆట రద్దు

మాంచెస్టర్, ఆగస్టు 10 — వర్షం మరొకసారి భారత జట్టును అవస్థాపాలంచేసి అదుకున్నది. అంతకుముందు 12 గంటల సుంచి కురుస్తున్న వర్షం తెరిపి ఇచ్చే అవకాశం లేకపోగా లంచ్ వరకు చూసి మ్యాచిని రద్దు చేశారు.

కుండ పోతగా కురిసిన వర్షం వల్ల కప్పి వుంచినాగాని పే గ్రౌండ్ అంతటా నీరు చేరింది.

429 పరుగులు చేయవలసిన భారత జట్టులోని ముగ్గురు బ్యాట్స్‌మెన్‌ను 65 పరుగులకే అవుటు చేసిన ఇంగ్లండ్ జట్టు నేడు రెస్టు గెలవడానికి అవకాశాలున్నాయి. వర్షం ఈ అవకాశాలను వమ్ముచేసింది.

# సహకార సంఘాలు పని చేస్తున్న తీరు

## శాసన సభలో పలువురి విమర్శ

### సహకార చట్టం సవరణ బిల్లును త్వరలో ప్రతిపాదించనున్నట్టు మంత్రి నారపరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 10—

రాష్ట్రంలో సహకార సంఘాలు పని చేస్తున్న తీరు గురించి, వీటిని కొందరు స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకొనడాన్ని గురించి అసెంబ్లీలో పలువురు సభ్యులు విమర్శించారు.

సహకార చట్టాన్ని సవరించడానికి, సహకార సంఘాల నిర్వహణ విధానాన్ని పటిష్ఠం చేయడానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం గైకొనగలదని తమ శాఖ పద్దులపై చర్చకు సమాధానం చెబుతూ సహకార శాఖ మంత్రి శ్రీ రొండా నారపరెడ్డి వివరించారు.

సాధ్యమైతే సవరణ బిలును శాసన సభ ప్రస్తుత సమావేశాలలోనే ప్రవేశపెట్టగలనని ఆయన చెప్పారు.

సభవారు పద్దులను ఆమోదించారు. కోత తీర్మానాలన్నీ వీగిపోయినవి.

బలహీనవర్గాల ప్రయోజనాలను పెంపొందించడంలో సహకార సంఘాలు ఎంతో సహాయపడినవని మంత్రి చెప్పారు.

అయితే, జరగవలసింది ఇంకా ఎంతో వున్నదని ఆయన అన్నారు. సహకార సంఘాల నిర్వహణను మెరుగుపరచడంలో ప్రభుత్వంతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తీసుకున్న ఋణాలు తిరిగి చెల్లించని వారు, అక్రమ చర్యలు జరిపినవారు, సహకార సంఘాలలోవుంటూ ప్రభుత్వ పార్టీ అనుయాయులుగా గౌరవనీయమైన పదవులను నిర్వహిస్తున్నారని ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కోన ప్రభాకరరావు విమర్శించారు.

సంగం జాగర్లమూడి సహకార సంఘంలో ఒకరు 74 వేల రూపాయలు చెల్లించ వలసివున్నదని, అయితే, ఇప్పుడు గౌరవనీయమైన పదవిలో వున్నారని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఏ సహకార సంఘం కూడా సక్రమంగా పనిచేయడంలేదని అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ లింగారెడ్డి విమర్శించారు.

సహకార ఉద్యమం పలు పట్టులలోనికి వ్యాపిస్తున్నప్పటికి, ప్రయోజనాలు ప్రజలకు అందడంలేదని అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కాజ రామనాథం అన్నారు. సహకార శాఖ అవినీతిపరులకు తెనెపట్టువలె పని చేస్తున్నదని ఆయన అన్నారు.

బందరులోని సహకార బ్యాంకిని ఒకటవ తరగతి బ్యాంకిగా మార్చాలని ఆయన కోరారు.

సహకార సంఘాలలో వాటా ధనాన్ని ఒక్కొక్క వాటాకు 20 రూపాయల నుంచి ఐదు రూపాయలకు తగ్గించాలని హరిజన పక్ష సభ్యుడు శ్రీ శేషావతారం సూచించారు.

కార్మిక సహకార సంఘాలను ప్రోత్సహించాలని శ్రీ బి. ఆర్. శేషయ్య శ్రేష్ఠి సూచించారు. సహకార సంఘాలలో ఆశ్రిత పక్షపాతం అవినీతి తాండవిస్తున్నాయని శ్రీ పరాంకుశం ఆరోపించారు.

సహకార సంఘాల నిర్వహణ విధానాన్ని మెరుగుపరచవలసి వున్నదని శ్రీ పి లక్ష్మణ రావు (కాంగ్రెస్) సూచించారు.

సహకార సంఘాలు రాజకీయ నాయకులకు, పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడుతున్నాయని శ్రీ సి. వి. కె. రావు ఆరోపించారు.

ఋణాలు పంజూరు చేయడంలో జాప్యం జరుగుతున్నదని శ్రీ గద్దెన్న ఫిర్యాదు చేయగా, సహకార సంఘాల తీరుతెన్నులపై దర్యాప్తు కమిటీని నియమించాలని శ్రీ పూల సుబ్బయ్య సూచించారు.

సహకార సంఘాల నిర్వహణ మెరుగుపర్చడానికి చర్యలు గైకొనాలని శ్రీ బి. నిరంజనరావు కోరారు.

అదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేట సమితిలోని కొత్తూరు పంచాయతీలో 1971-72 సంవత్సరానికి నూటికి నూరుశాతం వన్నులు వసూలుచేసినట్టు అదిలాబాద్ వార్త.

## 'రహమాన్ పిడుదలకు కృషి చేయాలి'

### వివిధ దేశాలకు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రెసిడెంట్ విజ్ఞప్తి

ముజిబ్‌నగర్, ఆగస్టు 10— వెంటనే జోక్యం చేసుకుని షేక్ ముజిబుర్ రహమాన్‌ను బేషరతుగా విడుదలచేసేటట్లు చూడాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రెసిడెంట్ సయ్యద్ నజ్రుల్ ఇస్లాం అన్ని రాజ్యాధినేతలకు, సమితి ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్ ప్రభుత్వం రహమాన్‌పై రేపు విచారణ జరుపుతుందని వచ్చిన వార్తల వల్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

విచారణ అనే పేరుతో జరిగే ఈ తతంగం నాగరిక సమాజంలోని విషాదాంతాలలో ఒకటి కాబోతున్నదని ఆయన అన్నారు.

## సభాహక్కుల తీర్మానం

### అసెంబ్లీలో శ్రీ సి. వి. కె. రావు ఉపసంహరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10 — లెజిస్లేచర్ సెక్రటేరియెట్ అసిస్టెంట్ కార్యదర్శిపై ప్రవేశపెట్టిన సభాహక్కుల తీర్మానాన్ని శ్రీ సి. వి. కె. రావు నేడు ఉపసంహరించుకున్నారు. అయితే, కొద్ది రోజులక్రితం సభ్యుడు పట్ల స్పీకర్ అనుపరించిన 'అసాధారణ' పద్ధతిపై తీవ్ర చర్చ జరిగి, అనంతరమే శ్రీ రావు తన తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు.

## కావేరి జలాల సమస్య

### సుప్రీంకోర్టులో తంజావూరు రైతుల రిట్ పిటిషన్

న్యూఢిల్లీ, ఆగస్టు 10— హేమవతి కాలనీ ప్రాజెక్టుకై కావేరి జలాలను మైసూరు ప్రభుత్వం వినియోగించడాన్ని సవాలుచేస్తూ తమిళనాడులోని తంజావూరు జిల్లా రైతులు వందమంది సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషనర్లలో పార్లమెంటు సభ్యులు శ్రీ మురసోలి మారన్, శాసనసభ్యులు శ్రీ మన్నారాయణ స్వామి కూడా వున్నారు.

కావేరి నదిపైగాని, దాని ఉపనదులపైగాని ప్రాజెక్టుల నిర్మాణాన్ని విలంబపరచేస్తూ ఉత్తరువులు జారీచేయాలని పిటిషనర్లు విజ్ఞప్తి చేశారు.

లోగడ వినియోగించుకుంటున్న మొత్తం నీటిని వారే హక్కు ఆస్తి హక్కు వంటిదని, రాజ్యాంగంలోని 19 (1ఎఫ్) ఆర్టికల్ క్రింద తమ హక్కులు రక్షణ కల్పించాలని వీరు కోరారు.

## రెండెళ్ళ క్రితమే చర్చలు ప్రారంభం

### ఇండో-సోవియెట్ ఒప్పందం పూర్వాపరాల గురించి శ్రీ స్వర్ణసింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10— ఇండియా-సోవియెట్ యూనియన్‌ల మధ్య ఒప్పందానికి రెండు సంవత్సరాల క్రితమే చర్చలు ప్రారంభమైనవని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

లోకసభలో ఒప్పందంపై జరిగిన ప్రత్యేక చర్చకు సమాధానం చెబుతూ సంతకం చేయబడిన అతిగడువరకు ఒప్పందం విషయం తనకు తెలియదని వచ్చిన వదంతులను ఆయన ఖండించారు.

చర్చలు రెండు సంవత్సరాల క్రితమే ప్రారంభమైనవని. అప్పట్లో తాను రక్షణ మంత్రిగా వున్నప్పుడికి. చర్చల గురించి తనకు తెలుసునని ఆయన చెప్పారు.

## ఇరాన్‌లో భూకంపం

టెహరాన్, ఆగస్టు 10— కాస్పియన్ సముద్రపు సరిహద్దులో వున్న ఇరాన్ ఉత్తర భాగమైన మంజాందరన్ ప్రాంతంలో విన్న భూకంపం సంభవించి 30 మంది పైగా గాయపడినట్టు కొన్నివందలమంది నిరాశ్రయులైనట్టు విన్న రాత్రి టెహరాన్ రేడియో వెల్లడించింది.

# పాక్ నిర్ణయంపట్ల కెనెడీ అసంతృప్తి

## ఉప ఖండంలో కాందిశీకుల బాధలు తెలుసుకొనడమే తన లక్ష్యమని వివరణ

కలకత్తా, ఆగస్టు 11—

ఢాకా, ఇస్లామాబాద్‌లు సందర్శించరాదని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన నిర్ణయం పట్ల అమెరికన్ సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ విచారం వ్యక్తంచేశారు.

భారత ఉప ఖండంలో ప్రజల ఇబ్బందులను అవగాహన చేసుకొనడానికి తాను ఈ యాత్ర ప్రారంభించానని. అయితే ఇస్లామాబాద్ నిర్ణయంవల్ల తన పనికి అంతరాయం కలిగినదని ఆయన నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ముందుగా తయారుచేసుకొన్న ప్రకటనలో ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు:

"ఉప ఖండంలో సమస్యలను అర్థం చేసుకొనడానికి నేను ఇక్కడకు వచ్చాను. ఈ పరిస్థితులను పరిశీలించి నిర్మాణాత్మకమైన సూచనలు కనుగొనడమే నా ధ్యేయం. తూర్పు పాకిస్తాన్‌లో కలిసిన ఏడాది సంభవించిన పెను తుపానువల్ల, ఇటీవల సంభవించిన అంతర్యుద్ధం వల్ల లక్షలాది ప్రజలు నిరాశ్రయులై పెక్కు ఇబ్బందులకు గురి అవుతున్నారు.

"కాందిశీక శిబిరాలను నా కార్యక్రమం ప్రకారం సందర్శిస్తాను. రానున్న ఆరు రోజులలో కాందిశీకులు చెప్పిన అంశాలు విని, బెంగాల్ ప్రజలకు శాంతి నెలకొనడానికి తోడ్పడే చర్యలను పరిశీలిస్తాను.

"తన భూభాగంలోకి ప్రవేశించే విషయమై స్వతంత్రరాజ్యానికిగల హక్కును నేను గుర్తించినప్పటికీ. ఇబ్బందులలోవున్న ప్రజలకు తోడ్పడడానికి ప్రయత్నించే వారిపై అట్టి ఆంక్షలు విధించడం విచారకరం."

## పాకిస్తాన్ ఆరోపణ ఖండన

### భారత సైన్యం పాక్ సరిహద్దులు దాటలేదని రక్షణ శాఖ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10— ఆగస్టు రెండు అయిదు తేదీల మధ్య భారత సైన్యం తూర్పుబెంగాలీ సరిహద్దులను దాటి రంగపూర్ రంగంలో ప్రవేశించినట్టు పాకిస్తాన్ చేసిన ఆరోపణ కేవలం కల్పితమని రక్షణ శాఖ ప్రతినిధి ఖండించారు.

భారత సైన్యం పాకిస్తాన్ సరిహద్దులు దాటి మూడు రోజులపాటు యుద్ధం జరిపిందని ఈ సంఘర్షణలో 72 మంది భారత సైనికులు మరణించారని పాకిస్తాన్ ఆరోపణలో పేర్కొన్నారు.

## లారీతో ఆర్. టి. సి. బస్సుఢీ

### ఇరువురి మరణం: 21 మందికి గాయాలు

హైదరాబాద్, ఆగస్టు 10— హైదరాబాద్, సిద్దిపేట రోడ్డులో విన్న ఆర్. టి. సి. బస్ ఒక లారీతో ఢీ కొనగా ఇరువురు మరణించారని 21 మంది ప్రయాణీకులు గాయపడ్డారని అధికార సమాచారం వల్ల తెలుస్తున్నది.

మరణించిన వారిలో లారీ డ్రైవర్ కూడా వున్నాడు.

# "ప్రాథమిక స్వత్వాలను, ఆస్తిహక్కును రద్దుచేసే ప్రసక్తిలేదు" - ప్రధాని హామీ

## భారతీయ ఔషధాల కేంద్ర మండలి

న్యూఢిల్లీ, ఆగస్టు 10— భారతీయ ఔషధాల కేంద్రమండలి ఆగస్టు 15 న ఏర్పడనున్నది.

ఇది భారతీయ వైద్య మండలి పని చేస్తున్న పద్ధతిలోనే పని చేస్తుంది.

భారతీయ ఔషధాలను వినియోగించే వైద్యుల కోసం ఒక సమగ్ర విద్యా ప్రమాణాన్ని రూపొందిస్తుంది. ఆయుర్వేద, సిద్ధ, యునాని ఔషధాలకు వేర్వేరు కమిటీలను నియమిస్తారు.

## పాక్ ప్రభుత్వంచే కెనెడీ పర్యటన రద్దు

రావల్పిండి, ఆగస్టు 10— తూర్పు పాకిస్తాన్‌లో శరణార్థుల పరిస్థితిని పరిశీలించడానికి, పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రెసిడెంట్ యాహ్యాఖాతో చర్చలు జరపడానికి ఎడ్వర్డ్ కెనెడీ ఏర్పాటు చేసుకున్న పర్యటన కార్యక్రమాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం రద్దుచేసింది. ఈ విషయం ప్రభుత్వం ప్రకటించడానికి రెండు గంటల ముందుమాత్రమే తమకు తెలియజేసిందని అమెరికా ఎంబసీ వర్గాలవారు చెప్పారు.

"మా కోరికమేరగాని, సెనెటర్ కెనెడీ కోరికమేరగాని ఈ చర్య జరగలేదు" అని వారు చెప్పారు.

### శరణార్థుల శిబిరాల సందర్శన

వాస్తవాలను పరిశీలించే కార్యక్రమంపై ఇక్కడికి వచ్చిన అమెరికా సెనెటర్ కెనెడీ బసీగామ్ సబ్ డివిజన్‌లోని శరణార్థుల శిబిరాలను అరు గంటలపాటు సందర్శించారు.

శిబిరాలలోని పరిస్థితులను గురించి స్వయంగా తెలుసుకొనడానికి. కొత్తగా వచ్చినవారిని ఇంటర్వ్యూ చేయడానికి ఆయన రెండు కిలోమీటర్ల దూరంలో, వ్యాంలో నడిచారు.

కపాలాక్షిపని ఒడ్డున నేలుచున్న అర్థగంట సేపు ఆయన తూర్పు పాకిస్తాన్ నుంచి వస్తున్న శరణార్థులను చూశారు.

## తెలంగాణా అభివృద్ధికి 894 లక్షలు వ్యయం

(1 వ పేజీ తరువాయి)

విధంగా వారికి ఇబ్బంది తగ్గించాలని అర్థిస్తున్నాం" అని చెప్పారు.

### వ్యవసాయ కార్మికులకు ఋణాలు

వ్యవసాయ ఎసులమిత్రం వ్యవసాయ కార్మికులకు వ్యక్తిగత పూచీమీద రు 750 లవరకు ఋణం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు పంపించినట్టు సహకార శాఖామంత్రి శ్రీ నరపరెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

### ఒంగోలులో కలెక్టరేట్ భవనం

రు. 41 లక్షలు ఖర్చుచేసి ఒంగోలువద్ద కలెక్టరేట్ భవనం నిర్మించాలని ప్రభుత్వం ఉద్దేశించినదని ఉపముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇందుకై రెండు సార్లు టెండర్లు పిలిచామని అన్నారు. అయితే ఆ టెండర్లు చాలా ఎక్కువ అని భావించి నందువల్ల మూడవసారి పిలిపించామని మంత్రి చెప్పారు.

టెండర్లు వేయడానికి ఆగస్టు 17 ఆఖరి తేదీ అన్నారు.

భవనం ప్రభుత్వ స్థలంలోనే నిర్మించాలని నిర్ణయించినా, ఈ స్థలం మార్చి వేరే ప్రయివేట్ భూములను స్వాధీనపరచుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ వెంకటరెడ్డి పూలసుబ్బయ్య ఫిర్యాదు చేశారు.

ప్రస్తుతం వున్న కలెక్టర్ ఆఫీసు నమీపంలోనే కొత్తభవనం నిర్మిస్తుందని ఉపముఖ్యమంత్రి చెప్పారు.

## మంత్రి పెరుమాళ్ళపై ఆరోపణలు

### శాసనమండలిలో చెయిర్మన్ అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11— పశ్చిమ గోదావరి జిల్లా పాలూరు పంచాయతీ సమితిని ఒక చోట హరిజన హాస్టల్ లేకపోయినప్పటికి వున్నదని గ్రాంట్లను ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ విషయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ దాసరి పెరుమాళ్ళకు సంబంధం వున్నదని కమ్యూనిస్టు సభ్యులు చేసిన ఆరోపణలోని నిజానిజాలను తెలుసుకొనేందుకు అర్ధగంట చర్చకు సభాధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి అంగీకరించారు.

పంచాయతీ సమితి అధ్యక్షుడు. ఈ సమితిలో హాస్టల్స్ లేవు కాబట్టి గ్రాంట్సు మంజూరు చేయనక్కర లేదని స్వయంగా చెప్పినప్పటికి, సంక్షేమ శాఖ నేడుగా

(మిగతా 2వ కాలంలో)

# ఇండో-సోవియెట్ ఆర్థిక సంబంధాలు

## మరింత పటిష్ఠం చేసుకొనాలని గ్రోమికోకు శ్రీ వై. బి. చవాన్ అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

ఇండియా, సోవియెట్ యూనియన్‌ల మధ్య ఆర్థిక సంబంధాలను పటిష్ఠంచేసుకొనవలసిన ఆవశ్యకతను గురించి సోవియెట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికోకు ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నొక్కిచెప్పారు.

రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను విస్తృతం చేసుకోవలని కూడా ఆయన తెలిపారు.

చవాన్, గ్రోమికోలు దాదాపు గంటసేపు ఉభయదేశాల మధ్య సంబంధాలను గురించి చర్చించారు. బంగ్లాదేశ్ శరణార్థులను మరింత అంతర్జాతీయ సహాయం లభిస్తే తాను హర్షించగలనని కూడా శ్రీ చవాన్ చెప్పారు.

బంగ్లాదేశ్ శరణార్థులకు పునరావాస సౌకర్యాలు కల్పించడానికి మరింత సహాయం చేయవలసిందిగా గ్రోమికోను ఆయన కోరారు.

75 లక్షల మంది శరణార్థులకోసం నెలకు దాదాపు 40 కోట్లు ఖర్చుచేయవలసి వుంటున్నదని. వారిలో 50 లక్షల మంది శిబిరాలలో వున్నారని శ్రీ వై. బి. చవాన్ సోవియెట్ విదేశాంగమంత్రితో చెప్పారు.

సోవియెట్ యూనియన్ ఇప్పటికి 7.5 కోట్ల రూపాయల విలువచేసే 50 వేల టన్నుల నియ్యం ఇండియాకు సరఫరా చేసింది. ఇంతేగాక మందులు ఇతర వస్తువులు కూడా సరఫరా చేసింది.

(3 వ కాలం తరువాయి)

గ్రాంటును పంపిస్తున్నదని, అందుకు సాక్ష్యాధారాలు తమ వద్ద వున్నాయని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. ఎల్. మహేంద్ర సవాలు చేశారు. గ్రాంట్లు విడుదల చేయడంలో మంత్రి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని ఆయన ఆరోపణ చేశారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీమహేంద్ర వేసిన ప్రశ్నవల్ల ఉత్పన్నమైన అసుబంధ ప్రశ్నలకు సంక్షేమ శాఖ మంత్రి సమాధానం చెబుతూ. ఆ సమితిలో హాస్టల్స్ వున్నాయని. ఇహనూ ఆ సమితి అధ్యక్షుడు సందర్శించి నప్పుడు హాస్టల్‌లో విద్యార్థులు వుండివుండక పోవచ్చునని, దాన్నిచూపి ఆయన అలాంటి ఆపేదిక పంపారేమోనని అన్నారు.

మంత్రి ఇచ్చిన సమాధానంపై ప్రతిపక్ష సభ్యులు శ్రీ వి.పి. రాఘవాచారి శ్రీ వి. రామారావు ప్రభృతులు ఇందులో ఏదో కుంభకోణం వున్నట్లున్నదని. ఈ అంశాన్ని సమగ్రంగా చర్చించాలని కోరారు. అర్ధగంట చర్చకు సభాధ్యక్షుడు అంగీకరించారు.

### ఎలెక్ట్రానిక్ పరిశ్రమ

రాష్ట్రం ఎలెక్ట్రానిక్ పరిశ్రమ అభివృద్ధికి తొమ్మిది లక్షల 30 వేల కేటాయింపడం జరిగిందని. అందుకు 70 ఎకరాల స్థలాన్ని సేకరించడం కూడా జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

# గృహ నిర్మాణానికి బృహత్ పథకం

## చేపట్టనున్నట్టు కేంద్రమంత్రి ప్రకటన

### గ్రామాలలో నిరుపేదలకు ఇళ్ళ స్థలాల కేటాయింపుకు పూర్తి సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో గృహవసతి సమస్య పరిష్కారానికి బృహత్ పథకాన్ని చేపట్టనున్నట్టు కేంద్ర గృహ నిర్మాణ శాఖమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు ప్రకటించారు.

పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో భూమిలేని నిరుపేదలకు ఇళ్ళ స్థలాలను ఉచితంగా కేటాయించడానికి రాష్ట్రాలకు కేంద్రం నూటికి నూరువంతులు సహాయం చేయగలదని ప్రకటించారు.


ఈ కాఫీ ఒక కప్పు మంచి కాఫీని తయారుచెయ్యమని పిలుస్తోంది...

...మిమ్మల్ని!




ఈ మంచి కాఫీని మంచి రుచితో తయారుచెయ్యడానికి రెండు నిమిషాలు వినియోగించండి!

Model courtesy: AIR INDIA

ఓల్సన్స్ ఫ్రెంచి కాఫీ

గుండు గింజలుల్లుంచి, మంచి సువాసనగల, ఉన్న కాఫీని ఇచ్చుటం ఎంతో గర్వంగా భావిస్తుంది!

everest/18/PL/Tel.


## సర్వరాయపేట మునిసిపాలిటీ టెండరు నోటీసు

1971-72 వ సంవత్సరమునకు ఈ దిగువ సూచించిన అయిటములు సర్వరాయపేట పురపాలక సంఘమునకు సరఫరా చేయుటకు సీలుచేసిన టెండరులు ది 30-8-71 నేటి సాయంత్రము 4 గం. వరకు మున్సిపల్ కమిషనరుగారికి గాని లేక వారి అనుమతి పొందిన వారికి గాని స్వీకరింపబడును. టెండరు అదేరోజు సాయంత్రం గం. 4-30 లకు అప్పటికి హాజరయిన టెండరుదారులుగాని వారి ఏజంటు సమక్షములో తెరువబడును.

| వ. నెం. | కావలసిన వివరము | ఎస్టిమేటు | ధరావత్తు | టెండరు షెడ్యూలు అరము |
|---|---|---|---|---|
| 1. | ట్రాక్టరుచేసిన కావలసిన అయిట్సు (ఇండియన్ అయిలు కార్పొరేషను వారివి) | 5,500/- | 275/- | 2/- |
| 2. | ఆరోగ్యశాఖ ఎనివారలకు కావలసిన పరికరములు (సర్జికల్ ఆర్టికల్స్) | 10,000/- | 500/- | 4/- |
| 3. | ప్రింటింగు మరియు బైండింగు వస్తులు | 2,000/- | 100/- | 2/- |
| 4. | వర్షపు తరగతి మరియు ఇతర పనివారలకు చెప్పులు | 2,000/- | 100/- | 2/- |

తదితర వివరములు ఆఫీసుపని పనిచేయు వేళలో పొందవచ్చును.

(సం) వై. సుబ్రహ్మణ్యం,
కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు,
సర్వరాయపేట మున్సిపాలిటీ.

మున్సిపల్ ఆఫీసు,
సర్వరాయపేట.

# "బంగ్లాదేశ్ సమస్యపై చర్యకు అవరోధం కాదు"

## ఇండో - సోవియెట్ ఒప్పందంపై లోకసభలో చర్చకు సమాధానమిస్తూ స్వర్ణసింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

సోవియెట్ యూనియన్‌తో కుదిరిన ఒప్పందంవల్ల ఇండియా బంగ్లాదేశ్ సమస్యపై ఏకపక్ష నిర్ణయం గైకొనడానికి ఎట్టి ఆటంకం వుండబోదని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ లోకసభలో చెప్పారు.

సోవియెట్ యూనియన్‌తో కుదిరిన శాంతి, మైత్రి, విద్యుద్ధ ఒప్పందంపైచర్చకు జవాబు చెబుతూ ఈ ఒప్పందం కుదుర్చుకొనడంవల్ల అలీన విధానాన్ని విడనాడినట్టు కాదని ఆయన పునరుద్ఘాటించారు.

భారతదేశ అలీన విధానాన్ని గౌరవిస్తున్నట్టు ఒప్పందంలో సోవియెట్ హామీ విచ్చిందని, అలీన విధానం నుంచి ఇండియాను వేరుచేసే అంశం ఏమీ లేదని ఆయన చెప్పారు.

ఒప్పందానికి విద్యుద్ధ సంధి లక్షణాలను కల్పించిన ఒప్పందంలోని ఎనిమిదవ అష్టకలోను ఆయన సభ దృష్టికి తెచ్చారు.

సాయుధ సంఘర్షణకు తనంత తానుగా ఎవరూ సిద్ధపడకుండా సంప్రతింపులకు అవకాశం కల్పించే తొమ్మిదవ ప్రకరణంవల్ల ఈ ఒప్పందం నైతిక ఒడంబడికలకు భిన్నమైనదని ఆయన వ్యాఖ్యానించారు.

తమపై యుద్ధం ప్రకటించిన దేశాలకు ఇండియాగాని, సోవియెట్ యూనియన్‌గాని ఆయుధ సహాయం చేయరాదన్న నిబంధనను గమనించడంవలనిందిగా ఆయన సభ్యులను కోరారు.

శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించకుండా ఇండియాను ఈ ఒప్పందం నిరోధించరాదని శ్రీ స్వర్ణసింగ్ వివరించారు.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించే విధానాన్ని ఇండియా కొనసాగిస్తుందని ఆయన అన్నారు.

సోవియెట్ న్యూట్రుల్‌గురించి ఒక సభ్యుడు ప్రస్తావించగా, భారతదేశ సమగ్రతను గౌరవిస్తానని సోవియట్ యూనియన్ హామీ విచ్చిందని, న్యూట్రుల్‌లోని తన్నులను సరిదిద్దుతామని చెప్పిందని ఆయన తెలియజేశారు.

సభ ఒప్పందాన్ని గురించికాక, ఒప్పందంపై శ్రీ స్వర్ణసింగ్ విన్న చేసిన ప్రకటనను చర్చించింది.

నేటి సాయంత్రం మంత్రి విశదపరచినట్లు ఒప్పందాన్ని ఆమోదించవలసిందిగా సభను కోరడం జరగలేదు.

చర్చను బట్టి సభలో అత్యధిక సంఖ్యాకులు ఒప్పందాన్ని బలపరుస్తున్నట్టు తేలింది. అయితే, ఒప్పందాన్ని బలపరచడంలో పక్షులు విభిన్న కారణాలను వెల్లడించారు.

బంగ్లాదేశ్ విషయంలో ఏకపక్ష నిర్ణయం చేయకుండా ఒప్పందం అవరోధం కల్పించడాన్ని శ్రీ స్వర్ణసింగ్ మరొకమారు స్పష్టంచేశారు.

ఒప్పందానికి ఇంత బ్రహ్మాండమైన మద్దతు లభించడంవల్ల ఆయన సంతోషం వ్యక్తపరచారు.

కొందరు వ్యతిరేక వైఖరి ప్రదర్శించారని, తామ విజయమైన ప్రజాస్వామ్యవాదులమని చెప్పుకొనడానికి వారు అలా చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

న్యూఢిల్లీలో శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రధాని ఇందిరా గాంధి

## బినోదానంద ఝా అంత్యక్రియలు

పాట్నా, ఆగస్టు 10— విన్న కేరళలో మరణించిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ బినోదానంద్ ఝాకు నేడు తమస్వగ్రామమైన దియోఘర్ వద్ద ప్రభుత్వలాంఛనాలతో అంత్యక్రియలు జరిగినవి.

అంతకుముందు ఆయన భౌతికకాయాన్ని ప్రత్యేక రైలులో దియోఘర్ చేర్చారు.

# భారత సైన్యం సన్నద్ధత

## ఎట్టి దాడినైనా ఎదుర్కొనగలదని జగ్‌జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10— ఎట్టి దురాక్రమణ పరిస్థితిని అయినా ఎదుర్కొనడానికి ఇండియా సిద్ధంగా వున్నదని రక్షణ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవనరామ్ తమ శాఖ పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సమావేశంలో వివరించారు.

దేశ భద్రతకు ఎట్టి ప్రమాదం వాటిల్లినా ఎదుర్కొనడానికి సైన్యం సిద్ధంగా వున్నదని ఆయన అన్నారు.

పాకిస్తాన్, చైనాల నుంచి ఎదురయే ప్రమాదాన్ని గురించి అన్ని విధాల శ్రద్ధ తీసికొనడం జరిగిందని, పరిస్థితిని తగిన విధంగా సమర్థంగా ఎదుర్కొనడానికి సైన్యాన్ని నియమించడం జరిగిందని ఆయన వివరించారు.

మన సైన్యం, నౌకా, వైమానిక దళాలు, బ్రహ్మోస్, క్షిపణులను పాకిస్తాన్ సైన్యాల కంటె సమర్థవంతమైనవని ఆయన వివరించారు.

మన నౌకా దళాన్ని అధునాతనంగా తయారుచేసి పరిహద్దు జలాలను కాపాడడానికి సర్వసన్నద్ధం చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

# దుర్భిక్ష నివారణ చర్యలు

## త్వరలో వివిధ ప్రాంతాలు పర్యటించనున్నట్టు రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 10—

ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి వచ్చిన తరువాత రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితుల నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి పర్యవేక్షించే నిమిత్తం వివిధ ప్రాంతాలలో పర్యటన జరుపుతామని రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి శాసన మండలిలో చెప్పారు.

వర్షాభావం వల్ల ఏర్పడిన దుర్భిక్ష పరిస్థితిపై శాసన మండలిలో జరిగిన చర్చకు సమాధానం చెబుతూ దుర్భిక్ష పరిస్థితి భయంకరంగా వున్న మాట నిజమేనని, అయితే భయోత్పాతం కలిగించే మాటలు వీలైనంత తక్కువగా చెప్పి పరిస్థితిని ఎదుర్కొనేందుకు తగు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో కలెక్టర్ల అధీనంలో వున్న ధాన్యాన్ని పరిస్థితులనుబట్టి విడుదల చేస్తూ వుండాలని ఆదేశాలు ఇచ్చినట్టు ఆయన చెప్పారు.

తాను జిల్లా అధికారులతోను, తాలూకా అధికారులతోను టెలిఫోన్ సంబంధాలు పెట్టుకున్నానని, ఎప్పటికప్పుడు పరిస్థితులను గురించి తెలుసుకుంటూనే వున్నానని మంత్రి వివరపరచారు.

వచ్చే వారం, పది రోజులలో భారీవర్షాలు కురుస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ వారం అక్కడక్కడ జల్లులువచ్చాయని, ఎండిపోతున్న పైరులకు ప్రాణం వచ్చినట్లయిందని, పచ్చదనం కనిపిస్తున్నదని మంత్రి చెప్పారు.

బావులను లోతుచేయించడానికి అవసరమైన రిగ్స్ కోసం ప్రయత్నాలు తంపెనీలను అడుగుతున్నారని, కేంద్రంనుంచి రిగ్స్‌ను తెప్పించుకునేందుకు ముఖ్యమంత్రి ఢిల్లీలో సంప్రతింపులు జరుపుతారని ఆయన చెప్పారు.

దుర్భిక్ష పరిస్థితులను సరైన సమయంలో ప్రభుత్వం కనిపెట్టలేకపోయిందని ప్రతిపక్ష సభ్యులు చేసిన విమర్శలను రెవెన్యూ మంత్రి ఖండించారు. కలెక్టర్లు పంపిన నివేదికలు సమగ్రంగా వున్నవని చెప్పడానికి వీలు లేదని అన్నారు.

రెవిన్యూ మంత్రి సమాధానం తరువాత సభాధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను గమనించి ప్రభుత్వం దుర్భిక్ష నివారణకు తగు చర్యలు గైకొనవలసిన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అంతకుముందు చర్చలో పాల్గొన్న సభ్యులందరూ తక్కువ భూమిగల, ఇతర ఋణాల వసూలును నిలిపివేయాలని, వ్యవసాయ కూలీలకు కరవు పనులు కల్పించాలని, చౌక డిపోలు తెరవాలని, చెరువులు, కుంటలు మరమ్మత్తు చేయించాలని, బావులు లోతు చేయించాలని కోరారు.

ప్రభుత్వం నిర్వహిస్తున్న సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు సభ్యులకు అవకాశం కల్పించడంకోసం శాసనమండలి సమావేశం వాయిదా వేయాలని అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. ప్రభాకరరావు సూచించారు.

రాష్ట్రంలో ధాన్యం నిలవలను తగు విధంగా వుంచడానికి ఇతర రాష్ట్రాలకు సరఫరా నిలిపి వేయాలని కమ్యూనిస్టు వాది నాయకుడు శ్రీవై. వి. కృష్ణారావు కోరారు. చెడిపోయిన బియ్యం పేదలో మంచి బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించడం పట్ల ఆయన విచారం వ్యక్త పరచారు.

భూస్వాముల వద్ద నిలవవున్న ధాన్యాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన అన్నారు.

దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొనడానికి రాష్ట్ర స్థాయిలో అఖిల పక్ష కమిటీని నియమించాలని ఆయన సూచించారు.

జనసంఘ్ సభ్యుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ప్రసంగిస్తూ; చిన్న తరహా నీటి పారుదల పథకాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

గ్రామాలలో మంచినీటి సౌకర్యం కలిగించడానికి నాగార్జునసాగర్ నీటిని గొట్టాల ద్వారా సరఫరా చేయాలని ఆయన అన్నారు.

శ్రీ దివి కొండయ్య చౌదరి ప్రసంగిస్తూ "స్వామినాథన్ కోడ్"ను సవరించాలని అన్నారు భవిష్యత్తులో కరువులు రాకుండా వుండేందుకు ఇప్పటినుంచే చర్యలు గైకొనాలని ఆయన సూచించారు.

రైతులు తీసుకున్న ఋణాలకు మారటోరియం ప్రకటించాలని మార్క్సిస్టుపార్టీ సభ్యుడు శ్రీ జి. దానయ్య కోరారు.

రాష్ట్రప్రభుత్వ సహాయంతోపాటు జిల్లాకు కోటి రూపాయల చొప్పున కేంద్రం సహాయం చేయాలని శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు సూచించారు.

శాశ్వత దుర్భిక్ష నివారణ పథకాలు ఇప్పటినుంచే ప్రారంభించాలని శ్రీ ఎస్. రామకృష్ణయ్య సూచించారు.

శ్రీ జి. నాగభూషణం (పాతకాంగ్రెస్) ప్రసంగిస్తూ రాయలసీమలో చిన్నతరహా నీటి పారుదల పథకాలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.

# సోవియెట్, పాకిస్తాన్ స్నేహ సంబంధాలు

శాంతికి దోహదకారి కాగలవని రష్యన్ దౌత్యోద్యోగి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10— సోవియెట్ యూనియన్, పాకిస్తాన్‌ల మధ్య గల స్నేహ సంబంధాలను గురించి పాకిస్తాన్‌లో సోవియెట్ దౌత్య కార్యాలయం ఉద్యోగి మిఖెవ్ ప్రకటించినట్టు పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

పెషావర్‌లోని సోవియెట్ గ్రంథ ప్రదర్శనను ప్రారంభిస్తూ, ఈ రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలు ఆసియాలోను, మొత్తం ప్రపంచంలోను శాంతిని కాపాడడానికి దోహదకారికాగలవని ఆయన అన్నారు.

సమానత్వం, పరస్పర గౌరవం, ఒకరి ఆంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోనారాదన్న సిద్ధాంతాలపై తమ సంబంధాలు ఆధారపడివున్నవని మిఖెవ్ చెప్పారు.

ఈ మైత్రి రెండుదేశాల ప్రజల జాతీయ ప్రయోజనాలకు అవసరమని కూడా ఆయన చెప్పారు.

## బంగ్లాదేశ్ పరిణామాలు

ప్రధాని, గ్రోమికో చర్చలలో ప్రస్తావనకు వచ్చినవట

న్యూఢిల్లీ, ఆగస్టు 10 — సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో, విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌తోను జరిపిన చర్చలలో బంగ్లాదేశ్ పరిణామాల ప్రస్తావన వచ్చినట్టు తెలుస్తున్నది.

అయితే, చర్చల సరళి తెలియలేదు. పాకిస్తాన్ సైనిక అధికారులు, షేక్ ముజిబుర్ రహమాన్‌పై తంపెట్టిన విచారణ కూడా ప్రస్తావించబడి వుండవచ్చునని భావిస్తున్నారు.

గడు, ఆగస్టు 10— ఆగస్టు 5,6,7 తేదీలలో త్రిపురకు చెందిన కొన్ని సరిహద్దు గ్రామాలపై పాకిస్తానీ సైన్యం కాల్పులు సాగించిన ఫలితంగా కనీసం ఆరుగురు భారతీయులు చనిపోయారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు.

# 317 మంది పాకిస్తాన్ సైనికుల మరణం

## బంగ్లాదేశ్ ముక్తివాహిని దళాలతో సంఘర్షణలలో మరి 105 మందికి గాయాలు

ముజిబ్‌నగర్, ఆగస్టు 10—

గత వారం రోజులలో బంగ్లాదేశ్‌లోని వివిధ రంగాలలో ముక్తి వాహిని దళాలలో జరిగిన సంఘర్షణలలో 317 మంది పాక్ సైనికులు మరణించారు: 105 మందికి గాయాలు తగిలినవి.

ముక్తిఫౌజ్ గెరిల్లాలు మూడు జీపులను, ఆయుధ వాహనాలను ధ్వంసం చేశారని అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

ముక్తిఫౌజ్ దళాలు రెండు వంతెనలను పేల్చివేశారని, అవి విద్యుచ్ఛక్తి ట్రాన్స్‌మిషన్ పైలాన్స్ ధ్వంసంచేశారని కూడా తెలుస్తున్నది.

ఈ సంఘటనలలో ముక్తివాహిని దళాలు వశపరచుకున్న ఆయుధాలలో ఏడు మరతుపాకులు, 19 రైఫిల్స్ స్వాధీనం చేసుకున్నారని తెలుస్తున్నది.

## సైన్యంలో నష్టాలు: పాక్ ప్రభుత్వం ఆందోళన

పిరోజ్‌పూర్, ఆగస్టు 10—బంగ్లాదేశ్‌లో ఇంతవరకు 1965లో ఇండియా-పాకిస్తాన్ యుద్ధంలో మరణించిన వారికంటె ఎక్కువ మంది పాకిస్తాన్ సైన్యం మరణించినట్టు తెలుస్తున్నది.

ఈ అంశం పట్ల పాక్ ప్రభుత్వం ఆందోళన చెందుతున్నదని, సైన్యంలో కొత్త వారిని చేర్చుకొనే కార్యక్రమాన్ని అధికం చేసిందని సరిహద్దు ఆవలవైపు నుంచి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

# ఇండియా, నేపాల్ మధ్య కొత్త వాణిజ్య ఒప్పందం

## ఆగస్టు 13 న సంతకాలు జరుగుతాయట

ఖట్మాండూ, ఆగస్టు 10—

ఇండియా, నేపాల్ దేశాలమధ్య కొత్త వాణిజ్యఒప్పందంపై ఈ నెల 13 వ తేదీన సంతకాలు జరుగుతాయి.

ఈ ఒప్పందానికి ముసాయిదా ప్రతిని ఏడురోజుల సంప్రతింపుల అనంతరం నేడు తయారు చేశారు.

భారత విదేశీ వాణిజ్యం శాఖ మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా వచ్చిన తరువాత శుక్రవారంనాడు ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

మొత్తంమీద ఒప్పందం గత రాత్రే పూర్తిఅయింది. కాని రెండు ప్రతినిధివర్గాల సభ్యులు నేడు మరి ఎనిమిదిన్నర గంటలు పాటు చర్చించి దానికి తుది మెరుగులు దిద్దారు.

## యాహ్యాఖాన్ బెదిరింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 10— తన దేశ భద్రత కోసం ఇండియాపై యుద్ధం ప్రకటించవలసి వస్తుందని పాకిస్తాన్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ తిరిగి బెదిరించారు.

ఇండో-సోవియెట్ ఒప్పందం జరగడానికి ముందు ఒక ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ ఇండియా, పాకిస్తాన్ దేశాలమధ్య యుద్ధం ఏర్పడేట్టువున్నదని ఆయన అన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగం

## ఉండాలని రాష్ట్ర న్యాయశాఖమంత్రి వివరణ

### కొవ్వూరులో సబ్ కోర్టుకు ప్రారంభోత్సవం

కొవ్వూరు, ఆగస్టు 10—

ప్రజావసరాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చడం సముచితమైన చర్యగా రాష్ట్ర న్యాయశాఖామంత్రి శ్రీ అనగాని భగవంతరావు పేర్కొన్నారు.

కొవ్వూరులో సబ్ కోర్టుకు ప్రారంభోత్సవ సందర్భంగా జరిగిన సభకు విన్న శ్రీ భగవంతరావు అధ్యక్షత వహిస్తూ ప్రాథమిక హక్కుల విషయం ప్రస్తావించి వ్యక్తి పరిక్షేమానికి సంఘం శ్రేయస్సుకు దోహదకరంగా ప్రాథమిక హక్కులుండాలని అన్నారు.

ప్రస్తుత పరిస్థితిలో మేధావుల పాత్రను గురించి ఆయన ప్రస్తావించి, నవ సమాజ నిర్మాణంలో వారు భాగస్వాములు కావాలని అన్నారు.

కేవలం పట్టాలచలనే జాతి రూపు రేఖలు మారబోవని ఆయనఅన్నారు.అయితే పట్టాలు ఆ యా దేశాలలోని ఆర్థిక, సాంఘిక వ్యవస్థను ప్రతిబింబిస్తాయని అన్నారు.

సాంఘిక వ్యవస్థలో మార్పులను మంత్రి కోరుతూ బలహీనవర్గాలలో నిద్రాణమైన ప్రతిభా విశేషాల వికాసానికి దోహదకరంగా ఆ వర్గాలవారికి హెచ్చు అవకాశాలను కలుగజేయాలని, అయిదు లేదా సంవత్సరాలుగా అణగారివున్న ఈ వర్గాలకు న్యాయం చేకూర్చాలని అన్నారు.

సబ్‌కోర్టుకు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అప్పారావు ప్రారంభోత్సవం చేస్తూ రాజ్యాంగం విషయంలో ప్రజాభీష్టం ప్రాతిపదికగా వివరించారు.

ప్రజల హక్కుల పరిరక్షణకు, ప్రజల పురోభివృద్ధికి ప్రభుత్వం, న్యాయస్థానాలు దోహదకరమైనవని అన్నారు.

## "ముజిబ్‌కు మరణ దండన విధిస్తే...."

### పాకిస్తాన్ వెలుపలకూడా తీవ్ర పరిణామాలు ఏర్పడతాయని ఉథాంట్ వివరణ

న్యూయార్క్, ఆగస్టు 10— అవామీ లీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్‌కు విధించే శిక్షను బట్టి పాకిస్తాన్ వెలుపల కూడా తీవ్ర పరిణామాలు ఏర్పడే ప్రమాదం వున్నదని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అన్నారు.

అయితే, ముజిబ్‌పై జరుగుతున్న విచారణ సమస్య అటు అంతరంగిక వ్యవహారం ప్రకారం జరగవలసిన సమస్యగానే మిగిలిపోతుందని ఆయన అన్నారు.

## కొత్తరకం మామిడిపండు

బెంగుళూరు, ఆగస్టు 10—బంగినపల్లి, మారిగోవా మామిడి కలిసి తయారుచేసిన కొత్తరకం మామిడిపండును పైసూరు వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ మారిగౌడ్ చేసారు మారిగౌడ్ మామిడిపండుకు నామకరణం చేశారు


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, ప్రాజెక్టు విభాగము)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు-కుడికాలువ

### టెండరు నోటీసు నెం 1/71-72

ఈ దిగువ సదుపరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు నాగార్జునసాగర్ కాలువల సూపరింటెండింగ్ యింజనీరువారిచే కారంపూడి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునందు తేది 15-9-71 న సాయంత్రము గం॥ 4.00 వరకు తీసుకొనబడి అదేరోజున సాయంత్రము గం॥ 4-30 లకు తెరువబడును.

| వ. నెం | పనిపేరు | దరఖాస్తుతో డిపాజిట్ | టెండరు ఫారం ఖరీదు | పూర్తి చేయవలసిన కాలపరిమితి | టెండరు తేదీకి ముందు కాంట్రాక్టరు అనుభవము |
|---|---|---|---|---|---|
| | | రూ. | రూ.పై | | |
| 1. | నాగార్జునసాగర్ కుడి కాలువపై కి.మీ. 106.10 (M 65/7+288) వద్ద "ఎ" క్లాసు బ్రిడ్జి కట్టుట | 3,000 | 31-00 | 12నెలలు | 3వతరగతి |
| 2. | నాగార్జునసాగర్ కుడి కాలువపై కి.మీ. 118.854 (M 73/6+540 వద్ద అండర్ టన్నెల్ కట్టుట | 8,200 | 31-00 | 18నెలలు | డిటో |
| 3. | నాగార్జునసాగర్ కుడి కాలువపై కి.మీ. 117.025 (M 72/7+410 వద్ద "ఎ" క్లాసు బ్రిడ్జి కట్టుట | 5,500 | 31-00 | 18నెలలు | డిటో |
| 4. | నాగార్జునసాగర్ కుడి కాలువ కి.మీ. 116.655నుండి 118.667 (M72/3+587 to 73/5+587) వరకు త్రవ్వుట | 41,500 | 31-00 | 24నెలలు | 1వతరగతి |

ii. చేసిన పని విలువనుండి 7½ శాతము తదుపరి సెక్యూరిటీ డిపాజిట్‌గా బిల్లులనుండి పట్టుకొనబడును.

iii. టెండరు ఫారం కొనుటకు దరఖాస్తులు తేదీ 31-8-71 లోపున ఈ ఆఫీసుకు గానీ, కెనాల్స్ డివిజన్, కారంపూడినకుగానీ తేలులాగున పంపవలయును.

iv. టెండరు ఫారములు తేదీ 6-9-71 నుండి 10-9-71 వరకు ఆఫీసు పని చేయు దినములలో ఉదయం గం॥ 10-30 నిం॥ నుండి సాయంత్రము గం॥ 5-00 వరకు ఈ ఆఫీసులోగాని డివిజన్ ఆఫీసులో గానీ యివ్వబడును.

v. కాంట్రాక్టు ఫారం :— లంప్‌సమ్.

vi. టెండరు ఫారములు ఖరీదును, పే అండ్ అకౌంట్సు ఆఫీసరు, లింగంగుంట్ల వారిపేర ఇండియా లేక హైదరాబాదు స్టేట్ బ్యాంకుల బ్రాంచీలో చెల్లించి, డ్రాఫును కొని, సదరు డ్రాఫ్టుతో టెండరు ఫారముల దరఖాస్తుతో జతపర్చి పంపవలయును ఈ సొమ్ము యెట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

vii. టెండరు పెడ్యూలు కొనదలచినవారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునందు ఆయా పనులకు ఎడురుగా చూపబడిన తరగతి క్రింద రిజిష్టరు చేయించుకొన్నవారై యుండవలెను. వారి రిజిస్ట్రేషను పత్రముల నకళ్ళను టెండరు ఫారముల దరఖాస్తుతో జతపర్చి పంపవలెను.

గమనిక :— నాగార్జునసాగర్ చీఫ్ యింజనీరు (కాలువలు) వారివద్ద రూ. 50,000 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించినవారు పైన పేర్కొనబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్‌లో 2/5 వ వంతు మాత్రమే చెల్లించిన చాలును. చేసినపని విలువలో 7½% చొప్పున తదుపరి సెక్యూరిటీ డిపాజిట్ కొరకు బిల్లులనుండి పట్టుకొనబడును.

కె వీరాస్వామి,
సూపరింటెండింగ్ యింజనీరు,
నాగార్జునసాగర్ కాలువల సర్కిలు,
కారంపూడి, వల్నాడు తాలూకా, గుంటూరుజిల్లా.

కారంపూడి,
తి. 4-8-71.


## శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు దంపతులకు రిమాండు

విజయవాడ ఆగస్టు 10—శ్రీ వి. పూర్ణచంద్రరావు హత్యకేసులో నిందితులుగా ఆరోపించబడిన శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు, ఆయన పతిమణి శ్రీమతి విద్యా నేడు మూడవ అడిషనల్ సెషన్స్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరై బెయిల్ దరఖాస్తు దాఖలు చేశారు.

మేజిస్ట్రేట్ శ్రీ ఎమ్. రామచంద్రారెడ్డి బెయిల్ దరఖాస్తును త్రోసిపుచ్చి, రిమాండ్‌కు ఉత్తరువు చేశారు.

వారిని విజయవాడ సబ్ జైయిల్‌కు పంపారు. బెయిల్ పిటీషన్ పై నిందితుల తరపున శ్రీ పి. లింగిడ్యూచౌదరి వాదించగా, ప్రాసిక్యూషన్ తరపున శ్రీ వి. వెంకటప్పయ్య వాదించారు.

## బంగ్లాదేశ్ పరిణామాలు

### ప్రధాని, గ్రోమికో చర్చలలో ప్రస్తావనకు వచ్చినవట

న్యూఢిల్లీ, ఆగస్టు 10 — సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో, విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌తోను జరిపిన చర్చలలో బంగ్లాదేశ్ పరిణామాల ప్రస్తావన వచ్చినట్టు తెలుస్తున్నది.

అయితే, చర్చల సరళి తెలియలేదు. పాకిస్తాన్ సైనిక అధికారులు, షేక్ ముజిబుర్ రహమాన్‌పై తంపెట్టిన విచారణ కూడా ప్రస్తావించబడి వుండవచ్చునని భావిస్తున్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం

### ఆరోగ్యశాఖ సంప్రతింపుల సంఘం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 10 — గ్రామీణప్రాంతాలలో మంచినీటి సౌకర్యాలను కల్పించడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర ఆరోగ్యశాఖ పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సూచించింది.

ధర్మంగాగాని లేక లాభాలు లక్ష్యంగాగాని దాపులను త్రవ్వుతామని ముందుకు వచ్చిన సభ్యులు వేరా సంస్థలకు రిగ్స్ సప్లయి చేయాలని సభ్యులు చేసిన సూచనలకు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ అమోదించారు.

కేంద్ర ప్రభుత్వం జిల్లాకు ఒకరిగ్‌ను ఇవ్వాలని, జిల్లా బోర్డులు మిగిలిన కార్యక్రమం నిర్వహించాలని అంతకుముందు ఒక సభ్యుడు సూచించారు.


## ది ఫర్టిలైజర్సు అండ్ కెమికల్స్ ట్రావెన్కూర్ లిమిటెడ్

రీజినల్ ఆఫీసు : వరంగల్

### టెండరు నోటీసు

నెం. R MW. 207 : 2 : 71

దిగువ పేర్కొన్న ట్రాన్సిపోర్టేషన్ కంట్రాక్టులు చేయుటకుగాను ఎస్టాబ్లిషెడ్ ట్రాన్సిపోర్టు కంట్రాక్టర్ల నుండి విడివిడిగా సీలువేసిన టెండర్లు, రీజినల్ మేనేజరు, ది ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్కూర్ లిమిటెడ్, రాష్ట్రపతి రోడ్, సుబేదారి, హనుమకొండ, వరంగల్-1 వారిచే కోరబడుచున్నవి.

పని యొక్క వివరము :

(i) వరంగల్ రైల్వే స్టేషను నుంచి వరంగల్‌లోని ఫార్టు సెంట్రల్ డిపో గోదాముకు ఎడ్లబండ్ల రవాణా

(ii) నవతెనగిరి సెంట్రల్ డిపో హైదరాబాద్ (నాంపల్లి) నుంచి ఫార్ట్ సెంట్రల్ డిపో గోదాము మిర్యాలగూడాకు

(iii) ఖమ్మం రైల్వే స్టేషను నుంచి మిర్యాలగూడలోని ఫార్టు సెంట్రల్ డిపో గోదాముకు

(iv) ఖమ్మం రైల్వే స్టేషనునుంచి ఖమ్మంలోని ఫార్టు సెంట్రల్ గోదాముకు.

నోటు :

1. రైల్వేలనుండి క్లియరెన్సు, లారీలో లోడుచేయడం, సిమోర్డు ఆయిలోడు చేయడం పంచులు కట్టడం మరియు రవాణాలో దెబ్బతిన్నవాటికి రిపేరుచేయడం స్పెసిఫికేషన్స్ ప్రకారము గోదాములో పేర్చిపెట్టడం. ఇవన్నీ ట్రాన్సిపోర్టు కంట్రాక్టులో కలవు.
2. రైల్వేనుంచి లెటివరీలు తీసుకొన్నప్పుడు షార్టేజి కనుగొన్నచో తత్సంబంధమైన షార్టేజి సర్టిఫికేటు తీసుకోవల్సిన దార్యత ట్రాన్సిపోర్టు కంట్రాక్టరుదే అయి వున్నది.
3. రవాణాచేయు సందర్భములో సంచుల షార్టేజి/నష్టములకు కూడా అతడే బాధ్యుడు.
4. రైల్వేలకు అండర్ ఛార్జులు ఏ విధమైన చెల్లించవలసివస్తే కంట్రాక్టరు చెల్లించవలసియున్నది. రైల్వేలనుండి పొందిన సరుకు రిలీజు కంట్రాక్టరు దాఖలుచేసిన పిప్పుల అండర్‌ఛార్జులు కంపెనీచే కంట్రాక్టరుకు చెల్లించబడతాయి
5. రైల్వేనుండి ఎడ్లబండ్ల విడుదల చేయించుటకుగాను సరకుయొక్క రైల్వే రశీదులు కంట్రాక్టరుకు అప్పగించబడును. సరకును విడుదల చేయుటలో కంట్రాక్టరు వలన జరిగిన ఆలస్యమువలన చెల్లించవలసి వచ్చే డెమరేజి లేదా వార్ఫేజిలకు కంట్రాక్టరుమాత్రమే దార్యత వహించాలి.
6. టెండరు ఆమోదించిన తేదీ నుండి ఒక సంవత్సరము కాంట్రాక్టు కాల పరిమితి అయివున్నది.
7. టెండరు డాక్యుమెంటులో దాఖలు చేయాలి. టెండరు ఫారములు జతపరచు నవరుద్ధి పెద్దకరాలలో "ట్రాన్స్ పోర్టేషన్ కంట్రాక్టు కొరకు టెండర్లు"అని వ్రాయవలయును.

ఎర్నెస్టుమనీ

ఎర్నెస్టుమనీ డిపాజిటుగా 500 లకు పెస్సర్సు ఫర్టిలైజర్సు అండ్ కెమికల్స్, ట్రావెన్కూర్ లిమిటెడ్, వారిపేర ఏదో బ్యాంకు అనగా హైదరాబాద్, హనుమకొండ బ్రాంచి వరంగల్‌లో చెల్లించబడేలా బ్యాంకు డ్రాఫ్టు తీసుకొనిగాని లేదా వరంగల్‌లోని పోస్టు రీజినల్ ఆఫీసులో నగదుగా చెల్లించిగాని టెండరు దాఖలు చేయాలి. ఎర్నెస్టుమనీ డిపాజిట్ జతపరచబడని టెండర్లు అమోదించబడవు అమోదించబడని టెండర్లకు సంబంధించిన ఎర్నెస్టుమనీ వాపసు చేయబడును.

టెండర్లను క్లోజింగ్ తేదీ

టెండరు క్లోజింగ్ తేదీ 24-8-71 అయివున్నది టెండర్లు మా రీజినల్ ఆఫీసులో 25-8-1971 తేదీ ఉదయం 10-30 గంటలకు రిజినల్ మేనేజరు ఫార్టు లిమిటెడ్, వరంగల్ వారిచే ఆ సందర్భములో హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరవబడును.

ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను విశాఖ రించు అధికారము దిగువ సంతకముదారు కలిగియున్నారు

# రైతులకు నవీన వ్యవసాయ పద్ధతులలో శిక్షణ పథకం

## రాష్ట్రంలో అయిదు బ్లాకులను ఎన్నిక చేసినట్టు దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఆగస్టు 11— కర్నూలుకు నవీన వ్యవసాయ పద్ధతిలో శిక్షణ సౌకర్యాలు కల్పించడంతోపాటు వారిని వృత్తి రీత్యా విద్యావంతులుగా తయారుచేయడానికి కర్నూలు కంటిన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రంలోను ఐదు పంచాయితీ బ్లాక్‌ల చొప్పున దేశంలోని వంద బ్లాక్‌లలో అమలు జరుపుతున్నదని రాష్ట్ర కార్మికుల శిక్షణ విద్యా పథకం అమలుపరచే కమిటీ అధ్యక్షురాలు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్, డైరెక్టర్ శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఇక్కడ విలేకరులకు తెలియచేశారు. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం క్రింద ఈ పథకం అమలు జరుగుతుందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకం అమలు పర్చడానికి చిత్తూరు జిల్లాలోని చిన్నకొత్తపల్లెను, కర్నూలు జిల్లాలోని నంద్యాలను, పశ్చిమ గోదావరి జిల్లాలోని గన్నవరంను హైదరాబాదు జిల్లాలోని రాజేంద్రనగర్‌ను, మహబూబ్‌నగర్ జిలాలోని షాద్‌నగర్‌ను ఎన్నిక చేయడం జరిగిందని శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ చెప్పారు. ఈ ఐదు సమితి బ్లాక్‌లలో హెచ్చు పంటలూపాన్ని ఇచ్చే వివిధ రకాల పైర్లను వేసే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. బ్లాక్‌లలోని ఉత్సాహవంతులైన కర్షకులను విద్యావంతులైగా తీర్చిదిద్ది, వారికి నవీన వ్యవసాయ పద్ధతులను అవలంబించడంలోను, అధునిక వ్యవసాయ పరికరాలను ఉపయోగించడంలోను, ఎరువులు, క్రిమిసంహారక ఔషధాలు వాడడంలోను తగినంత శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని శ్రీమతి దేశ్‌ముఖ్ పేర్కొన్నారు.

బ్లాకుల వ్యవసాయ విస్తరణాధికారులతో ప్రవేశం లేకుండానే వారికి పిలిచి తగినంత శిక్షణ ఇవ్వడానికి ఏర్పాటు జరిగాయని ఆమె చెప్పారు. అక్షరాస్యులైన రైతు నవీన వ్యవసాయపద్ధతులపట్ల ఆకర్షితులవుతారన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తపరిచారు.

ఆంధ్ర మహిళాసభ 1956 సంవత్సరంలో మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగరి బ్లాక్‌లో ఈ పథకం అమలుకు ప్రయోగాత్మకంగా చేసిన కృషిని, సాధించిన ఫలితాలను ఆమె ప్రస్తావించారు. ఈ ప్రగతి ఫలితాల దృష్ట్యా రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలలో కూడ పథకాన్ని అమలుపర్చాలన్న ఉద్దేశంతోవున్నట్టు ఆమె చెప్పారు.

పంచాయితీ సమితి బ్లాక్‌లలో ఈ పథకం మూడేళ్ళపాటు అమలుజరుగుతుందని, మూడేళ్ళపాటు పథకం అమలుకు ఏడులక్షల 50 వేల రూపాయల మొత్తం ఖర్చు అవుతుందని, ఏటా రెండు లక్షల 50 వేల రూపాయల మొత్తాన్ని ఖర్చుచేయవలసివుంటుందని, ప్రతిబ్లాక్ 50 వేల రూపాయల ఖర్చును జరిందవలసివుంటుందని అన్నారు.

ప్రతి బ్లాకులను ఏటా రెండు వేల మంది రైతుల చొప్పున ఐదుబ్లాకులలో 10 వేల మందికి నవీన వ్యవసాయ విషయాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ తెలిపారు. ప్రతి ఉటుంబంలోని మహిళకు చదువను, వ్రాయను నేర్పి, ఆమెను విద్యావంతురాలుగా చేయడానికి కృషి జరుగుతుందని, ఈ కార్యక్రమం అమలుకు కావలసిన నిధులను సమకూర్చడం జరుగుతుందన్నారు. నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమం అమలుకు ఏటా లక్ష 50 వేల రూపాయలు మొత్తం ఖర్చు అవుతుందని ఈ నిధులను కెనడా ప్రభుత్వం కేటాయించింది. సేవా సంస్థలు నుంచి సహకార్యక్రమం జరుగుతుందని ఆమె చెప్పారు.

ప్రతి బ్లాక్‌లోను 60 మంది ఉపాధ్యాయులు శిక్షణ తరగతులను నిర్వహిస్తారని ఇదుగురు సూపర్వైజర్లు, ఒక ప్రాజెక్టు ఆఫీసరు వుంటారని ఆమె పేర్కొన్నారు.

విశాఖపట్నంలో భారత్ హెవీ ప్లేట్స్, వెసెల్స్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. ఎస్. శర్మ

# హెవీ ప్లేట్స్, వెసల్స్ ఫ్యాక్టరీ

## 21 వ తేదీన శ్రీ కుమార మంగళంచే ప్రారంభం

విశాఖపట్టణం, ఆగస్టు 11—భారత హెవీ ప్లేట్స్, వెసల్స్ ఫ్యాక్టరికి ఈ నెల 21 వ తేదీన కేంద్ర ఉక్కుశాఖ మంత్రి శ్రీ కుమార మంగళం ప్రారంభోత్సవం చేస్తారు.

ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆ నాటి సభకు అధ్యక్షత వహిస్తారు.

1967 జనవరి ఎనిమిదవ తేదీన ఈ ఫ్యాక్టరీకి అప్పటి కేంద్ర మంత్రి శ్రీ డి. సంజీవయ్య శంకుస్థాపన చేశారు. 1969 సంవత్సరాంతానికి ప్రారంభోత్సవం జరిగి వుండవలసింది. కాని ఈ ఫ్యాక్టరీ మేనేజింగు డైరెక్టరు శ్రీ కె. ఎస్. శర్మ ప్రముఖ ఇంజనీరు అవుటచేత ఆయన కృషి ఫలితంగా ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కాకుండానే 1969 సంవత్సరం మధ్యలోనే పరిమిత ఉత్పత్తితో ఆ ఫ్యాక్టరి పని చేయడం ప్రారంభించింది.

నిర్మాణం అంత్యం అయినందున వడ్డీ బాధ్యతలు 74 లక్షల రూపాయలతో సహా ఈ ఫ్యాక్టరీ పెట్టుబడి 17.35 కోట్ల రూపాయలు టోకెన్ నిర్మాణానికి కూడా వ్యయం చేస్తారు. మొదటి దశలో 1.24 కోట్ల రూపాయలు వ్యయం చేస్తారు.

# పోలీసులతో ఘర్షణలో నక్సలైట్ మృతి

## ఇల్లెందు దగ్గర అడవులలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఇల్లెందు, ఆగస్టు 11— ఇక్కడికి ఏడు మైళ్ళ దూరంలోవున్న ధంగాలపురం అడవిలో పోలీసులు, నక్సలైట్లకు మధ్య జరిగిన సంఘర్షణలో ఒక నక్సలైట్ మరణించాడు. మరి కొంత మంది నక్సలైట్లకు గుండు దెబ్బలు తగిలాయి.

ఈ ప్రాంతంలో నక్సలైట్ ఉనికిని గురించి సమాచారం అందగానే ఒక పోలీసు దళం అక్కడికి వెళ్ళింది. పదిమందివున్న నక్సలైట్ల బృందం మొదట పోలీసులపై కాల్పులు జరిపింది. అప్పుడు పోలీసులు తిరిగి కాల్పులు జరిపారు. ఈ సంఘర్షణలో ఒక నక్సలైట్ మరణించాడు. అయితే ఆ శవాన్ని ఇంతవరకు గుర్తుపట్టలేదు. అతని తుపాకిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# విజయవాడ-మద్రాసుల మధ్య బస్సు సౌకర్యం

## ఆంధ్ర-తమిళనాడు రవాణా సంస్థల ఒడంబడిక

మద్రాసు, ఆగస్టు 11 — తమిళనాడు ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థలు రెండు రాష్ట్రాలలో ఎపిమిడ బస్సుర్యూట్లను నడిపడానికి ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం తమిళనాడు రోడ్డు రవాణాసంస్థ వేలంపిడుపతి, తిరుపాతూర్-తిరుపతి తిరువణ్ణామలై-తిరువతి మద్రాసు-నెల్లూరు, మద్రాసు-తిరుత్తుల మధ్య బస్సులు నడుపుతుంది. ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థవారు విజయవాడ-మద్రాసు, నెల్లూరు-మద్రాసు అనంతపూర్-మద్రాసుల మధ్య బస్సులు నడుపుతారు. తిరుపతి - మద్రాసుల మధ్య ఈ రెండు సంస్థలు ప్రత్యేకంగా నడుపుతున్న బస్సు సర్వీసులను నెలలు నుంచి ఆపుకు పెంచారు.

**పాలకొండ :** శ్రీకాకుళం జిల్లా పాలకొండ సమితి రేగిడి, పుట్టినవలస, భూయారు గ్రామాలలోని అప్పుడు ప్రయమరీ పాఠశాలలకు రు. 7,500ల విలువగల కోడిగుడ్డు పరికరాలు, పర్నిచరును సరఫరాచేశారు.

# 45 లక్షల వ్యయంతో కడపలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం

## జిల్లా కలెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, ఆగస్టు 11 — జిల్లా కలెక్టర్ శ్రీ యస్. వి. గిరి ఈ నెల 8 వ తేదీన ప్రభుత్వ వైద్యశాలలో 12 పడకలు గల నేత్ర విభాగానికి ప్రారంభోత్సవం చేశారు. రిజిస్ట్రార్ కలెక్టర్ శ్రీ జి. రామకృష్ణారెడ్డి ఈ విభాగం నిమిత్తం 40 వేల రూపాయలు విరాళంగా యిచ్చారు.

కలెక్టర్ శ్రీ యస్.వి. గిరి తమ ప్రసంగంలో 45 లక్షల రూపాయల వ్యయంతో, ప్రభుత్వ కళాశాల సమీపంలో దొంగలచెర్వు వద్ద 40 ఎకరాల స్థలంలో కొత్త ఆసుపత్రి భవనాలను నిర్మించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పేర్కొన్నారు.

అయితే ప్రజలనుంచి కనీసం మూడు లక్షల రూపాయల విరాళాలు సేకరించవలసి వస్తుందని, రాయలసీమ అభివృద్ధి నిధుల నుంచి ఏడు లక్షల రూపాయల విరాళాన్ని ఆశిస్తున్నట్టు కలెక్టర్ వెల్లడించారు.

జిల్లా ఎరియస్ అధ్యక్షులు శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి తమ ప్రసంగంలో ఈ ఆసుపత్రి నిర్మాణం జరిగి వచ్చే సంవత్సరానికి వంద సంవత్సరాలు పూర్తి కావస్తున్న సమయంలో అన్ని సౌకర్యాలతో కూడిన ఆసుపత్రి నిర్మాణం జరగడం ఎంతో సముచితం అని అన్నారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. కమ్రుద్దీన్ వందనసమర్పణ చేశారు.

# మట్టపల్లి ఆలయ పునరుద్ధరణకు కృషి

## టి. టి. డి. వారిచే 30 వేల విరాళం ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూర్‌నగరు, ఆగస్టు 11 — తిరుమల-తిరుపతి దేవస్థానంవారు శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమానికి రు. 30 వేలను విరాళంగా ప్రకటించారు.

లోగడ ప్రభుత్వం తన కామన్ గుడ్ ఫండ్ కింద ఎదివేల రూపాయలు, యాదగిరి లక్ష్మీనరసింహ దేవాలయంవారు ఏడు వేల రూపాయలను విరాళాలు ప్రకటించారు.

దేవస్థానం పునరుద్ధరణకు దాదాపు లక్ష ఇరవై వేల రూపాయలు ఖర్చవుతుందని అంచనా.

శ్రీ కేశవతీర్థస్వామి అధ్యక్షతన ప్రభుత్వం అనుమతితో కమిటీ ఏర్పడి ఇప్పటికి దాతల నుంచి 15 వేల రూపాయలను విరాళాలుగా వసూలు చేశారు.

శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నల్లగొండ జిల్లా, హుజూర్‌నగరు తాలూకాలో కృష్ణానదీ తీరానవున్నది.

ప్రతిసంవత్సరం చైత్రశుద్ధ పూర్ణిమనాడు జరిగే స్వామి కల్యాణానికి నల్లగొండ, గుంటూరు, ఖమ్మం జిల్లాలనుంచి అనేక మంది భక్తులు వస్తారు.

ప్రస్తుతం హుజూర్‌నగరు నుంచి స్వామి వారి దేవాయం వరకు సుమారు 17 మైళ్ళు పక్కా శంకర రోడ్డు నిర్మాణం దాదాపు పూర్తవుతున్నది.

# ఖమ్మంజిల్లా మాజీ సైనికులకు కాలనీ

## ఖమ్మంలో హోంమంత్రిచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, ఆగస్టు 11 — ఖమ్మం జిల్లాలోని మాజీ సైనికులకొరకు ఇక్కడ ఐదు ఎకరాల స్థలంలో నిర్మించే ఇళ్ళ కాలనీకి రాష్ట్ర హోం మంత్రి శ్రీ జె. వెంగళరావు ఇటీవల శంకుస్థాపన చేశారు.

జిల్లాలోని మాజీ సైనికులకు గృహవసతి కల్పించడానికి కలెక్టర్ వారికి అయిదు ఎకరాల భూమిని నివేశనస్థలాలుగామంజూరు చేశారు. సభకు ఖమ్మం కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి అధ్యక్షత వహించారు.

సభలో జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఆర్. భువననుందరరెడ్డి ప్రసంగించారు. తొలుత జిల్లా మాజీ సైనికుల సంక్షేమం సంఘం అధ్యక్షులు శ్రీ మహ్మద్ ఇబ్రహీం సభికులకు స్వాగతం చెప్పారు.

# పెదపెండ్యాలలో కమ్యూనిస్టు దౌర్జన్యం

## పోలీసు సహాయానికై విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 11— వరంగల్ తాలూకా పెదపెండ్యాలలో కమ్యూనిస్టుల దౌర్జన్యాలను ఖండిస్తూ ఆ గ్రామ సర్పంచ్ శ్రీ పి. లక్ష్మీనరసింహారావు నాయకత్వంలో పదిమందితో కూడిన ప్రతినిధివర్గం, ముఖ్య మంత్రిని, హోం మంత్రిని, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను కలుసుకొని మెమొరాండాలు అందచేసింది.

కమ్యూనిస్టుల దౌర్జన్యాలవల్ల ఆ ప్రాంత ప్రజలు భయభ్రాంతులవుతున్నారని, వెంటనే పోలీసు సహాయం అందచేయాలని అందులో విజ్ఞప్తిచేశారు.



"రాజమండ్రి దర్శిని" గ్రంథాన్ని రాష్ట్ర మంత్రిణి శ్రీమతి రోడా మిస్త్రీ విడుదల చేస్తున్నప్పటిదృశ్యం. ఆమె ప్రక్క ఆసీనురాలైన వారు శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి

# ఖమ్మం సమితిలో దుర్భిక్ష నివారణకు చర్యలు

## హోంమంత్రి శ్రీ వెంగళరావుచే ప్రారంభం

ఖమ్మం, ఆగస్టు 11— ఖమ్మం పంచాయితీ సమితిలోని మూడు గ్రామాలు వి. వెంకటాయిపాలెం చేవకుంటర్, ఖానాపూర్ హవేలీలలో మూడు మంచి నీటి బావుల త్రవ్వకం కార్యక్రమాలకు రాష్ట్ర హోం మంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల ఎనిమిదిన ప్రారంభోత్సవం చేశారు.

వి. వెంకటాయిపాలెంలో జరిగిన సభలో రాష్ట్ర హోంమంత్రి ప్రసంగిస్తూ, అనావృష్టి కారణంగా జిల్లాలో ఏర్పడిన దుర్భిక్ష పరిస్థితులను రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను ప్రస్తావించారు. నిరుద్యోగులందరూవున్న వ్యవసాయ కూలీలకు పనులు చూపడం జరుగుతుంది, చౌక దుకాణాలను ప్రారంభించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

వర్షాభావంవల్ల పనులులేక నిరుద్యోగులుగా వున్న వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించవలసిందని స్థితికలిగిన రైతులకు హోంశాఖ మంత్రి శ్రీ వెంగళరావు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి కూడ మాటాడారు. తొలుత ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. భువననుందరరెడ్డి, శాసనసభ్యుడు శ్రీ మహ్మద్ రాజబలి, ఖమ్మం కలెక్టర్ సకాలంలో తీసుకున్న చర్యలపట హర్షం ప్రకటిస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ కోటవున్నయ్య, శాసన మండలి సభ్యుడు శ్రీ టి. వెంకటప్పయ్య, జిల్లా పరిషత్తు మాజీ అధ్యక్షుడు శ్రీ జె. కొండలరావు ఆర్. డి. ఓ. శ్రీ టి. వెంకటరెడ్డి జిల్లా అధికారులు హోం మంత్రి శ్రీ జె. వెంగళరావు వెంట వున్నారు.

రాష్ట్ర హోం మంత్రి శ్రీ జె. వెంగళరావు ఈ నెల 8న ఖమ్మంలో జిల్లా అధికారులతో జిల్లాలో ఏర్పడిన అనావృష్టి పరిస్థితులు, పరిస్థితి మెరుగు పరచడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చలు జరిపారు. తర్వాత ఆయన జిల్లా అధికారులు, అధికారుల సమావేశానికి హాజరై అనావృష్టి పరిస్థితుల కారణంగా నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్న వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించడానికి సత్వర చర్యలు తీసుకోవలసిందని కోరారు. జిల్లాలో చౌక దుకాణాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోనేటట్టు చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ఒంగోలు జిల్లాలో కరవు పనులు

## పునరుద్ధరించాలని ఇంజనీర్లకు కలెక్టర్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, ఆగస్టు 11— ఒంగోలు జిల్లాలోని అనావృష్టి ప్రాంతాలలో వర్క్సు కార్యక్రమాలను వెంటనే ప్రారంభించడానికి ప్రణాళికా పథకాలలో జేర్చిన వర్క్సుకార్యక్రమాల వ్యవహారాలను ప్రణాళికలో చేర్చని బడెట్లుగురించి సమీక్షించడానికి జిల్లాకలెక్టరు శ్రీ కె. చంద్రయ్య జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

సమావేశానికి ఒంగోలు పి.పి.డబ్ల్యు.డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఇరిగేషన్) పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రోడ్లు, భవనాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రత్యేకభవనాల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇతర శాఖలాధికారులుహాజరయ్యారు. పి.డబ్ల్యు.డి. ఇరిగేషన్ సూపరింటెండింగ్ ఇంజనీరు (విజయవాడ), ఒంగోలు జిల్లా పరిషత్ కార్యదర్శి, భూసార పరిశీలనశాఖ ఇన్‌చార్జి అధికారిలాడ సమావేశంలో పాల్గొన్నారు.

చెరువుల త్రవ్వకం, రోడ్ల నిర్మాణం మొదలైన పనులు చేయడానికి ఎక్కువ మందిని కూలీలుగా వినియోగించవలసిందిని ఒంగోలు జిల్లా కలెక్టరు ఇంజనీర్లను కోరారు.

అనావృష్టి ప్రాంతాలలో కరవు పనులు కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయల మొత్తాన్ని రైతులకు తక్కావీ ఋణాలు ఇవ్వడానికి మూడులక్షల రూపాయల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టరు అధీనం వుంచినట్లు ఒంగోలు కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య చెప్పారు.

కొంతకాలం క్రితం ఒక స్టేజీవద్ద నిలిపివేసిన సహాయక కార్యక్రమాలను తిరిగి కొనసాగించవలసిందిని ఆయన ఇంజనీర్లకు విజ్ఞప్తిచేశారు. 10 లక్షల రూపాయలఖర్చుతో 50 రోడ్ల నిర్మాణాలను, 50 మైనర్ ఇరిగేషన్ వర్క్సు కార్యక్రమాలను ప్రారంభించవచ్చునని ఆయన సూచించారు.

## నర్సంపేట సమితిలో పూర్తి దుర్భిక్షం

నర్సంపేట, ఆగస్టు 11— నర్సంపేట సమితిలో, తాలూకాలో పూర్తిగా దుర్భిక్షం నెలకొన్నదని, వ్యవసాయపు పనులు ఆగిపోవడంతో కూలీలకు జీవనోపాధి లేకుండా పోయిందని, నర్సంపేట సమితి అధ్యక్షులు శ్రీ గంటా ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో తెలియచేశారు.

"అన్ని మెట్టపంటలు పూర్తిగా ఎండిపోయాయి. చెరువులలో చుక్కనీరు లేదు. బ్రాగే నీటికి కూడా కరవు ఏర్పడింది. బావులన్ని వట్టిపోయాయి" అని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతి గ్రామంలో చౌకడిపోలు తెరిచి, కరవు పనులు మొదలుపెటి బీదప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వర్షాభావంవల్ల పశ్చిమ గోదావరి రైతుల ఇక్కట్లు

హైదరాబాద్, ఆగస్టు 11— ఈ సంవత్సరం వర్షాభావం వల్ల పశ్చిమ గోదావరి జిల్లా రైతాంగం తీవ్రంగా ఆందోళనపడుతున్నారని శాసనసభ్యులు శ్రీ ఆర్. సత్యనారాయణరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.

గత మూడు సంవత్సరాలుగా వరుసగా సక్రమోపడం వల్ల అప్పులపాలయిన రైతులు ఈ సంవత్సరం పరిస్థితులవల్ల అయోమయస్థితిలో వున్నారని, అందువల్ల ప్రభుత్వం ఋణసేకరణ వాయిదావేసి, చౌకడిపోలు తెరిచి, కరవుపనులు ప్రారంభించాలని ఆయన కోరారు.

# పశ్చిమ గోదావరిలో బియ్యం అమ్మకం

ఆకివీడు, ఆగస్టు 11— పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీ కె. ధర్మారావు, కార్యదర్శి శ్రీ బి. హెచ్. రామచంద్రరాజు సంయుక్త ప్రకటనలో ఈ కింది విధంగా తెలియచేశారు :

"వాస్తవం జిల్లాలోని అనావృష్టివల్ల బియ్యం ధరలు పెరిగిపోగలవని బియ్యం వాడకందార్లు, ప్రజలు ఆందోళన చెందినవారంలేదు. జిల్లా కలెక్టరు కోరికననుసరించి జిల్లాలోని బియ్యంవాడకందార్లందరికీ కొత్త ఎంట వచ్చేవరకు కిలో రూపాయికి సరఫరా చేయగలం. అప్పుడే కొన్ని గ్రామాలలో డిపోలను తెరిచాం.

అవసరమైతే ఇంకా డిపోలను నిర్వహించడానికి జిల్లా రైస్ మిల్లర్ల సంఘం వారు సిద్ధంగా వున్నారు.

నిన్నటి నుంచి ఆకివీడులో కూడా కిలో బియ్యం రూపాయికి అమ్ముతున్నారు.

# నల్లజెర్ల సమితిలో నాటుపడని స్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

తాడేపల్లిగూడెం, ఆగస్టు 11— నల్లజర్ల పంచాయితీ సమితి స్థాయీ సంఘాల సమావేశం మొన్న జరిగింది. సమితిలో కరవు పనుల నిమిత్తం ఆరు లక్షల రూపాయలు మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. సమితి ప్రాంతంలో 75 శాతం గ్రామాలలో ఇంతవరకు నాట్లు పడినట్లు తెలియజేశారు. వ్యవసాయదారులకు ఋణాలు నిమిత్తం 25 వేల రూపాయలు మంజూరు చేశారు.

నాథవరం, నల్లమాడు, కంసాలిగుంట, వెల్లమిల్లి పెదతాడేపల్లి గ్రామాలలో స్థూలభవనాలు 90 వేల రూపాయల వ్యయంతో నిర్మించడానికి తీర్మానించారు.

ఈ సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ వి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

# అనంతపురం, కడప జిల్లాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలు

## విద్యాశాఖ డైరెక్టరు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, ఆగస్టు 11— ప్రణాళికేతర నిధులనుంచి విద్యాపద్ధ క్రింద నిధులు మంజూరు అయిన తరువాత కడప, అనంతపురం జిల్లాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలు నెలకొల్పడం జరుగుతుందని విద్యాశాఖ డైరెక్టర్ ఇక్కడ తెలియచేశారు.

కడప ప్రభుత్వ కళాశాలలో, ప్రతి తరగతిలో కనీసం 50, 60 మంది విద్యార్థులు వుంటే ఇంగ్లీషు మీడియం తరగతులు ప్రారంభించడానికి ఉత్తర్వులు ఇవ్వగలమని కూడా ఆయన చెప్పారు.

# పంచాయత్ భవన్ ప్రారంభోత్సవం

## ఆర్మూర్ తాలూకా గ్రామంలో

## జిల్లా పరిషత్తు అధ్యక్షునిచే

నిజామాబాద్, ఆగస్టు 11— ఆర్మూర్ తాలూకా నర్సోడ గ్రామంలో సుమారు 26 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన పంచాయతీ భవనానికి నిజామాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ కార్యక్రమానికి పంచాయితీ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ కె. ఆర్. గోవిందరెడ్డి అధ్యక్షత వహించారు. తొలుత ఫీమ్‌గర్ గ్రామం సర్పంచ్ శ్రీ సుదర్శనరావు అతిథులకు స్వాగతం చెప్పారు. నర్సోడ గ్రామ సర్పంచ్ శ్రీ బ్రహ్మయ్య వందన సమర్పణ చేశారు.

## దోమకొండ సమితి సమావేశం

ఇటీవల జరిగిన దోమకొండ పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ వి. గోపాలరావు అధ్యక్షత వహించారు.

సమావేశంలో సమితి మొదటి స్థాయీ సంఘ సభ్యుడుగా శ్రీ కాంతంరెడ్డి ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమితి ఒకటి, నాలుగు స్థాయీ సంఘాలలో ఏర్పడిన రెండు సభ్యత్వ ఖాళీలను భర్తీచేయడానికి ఎన్నికలు జరపవలసి అగత్యమేర్పడింది. మొదటి స్థాయీ సంఘంలో ఏర్పడిన సభ్యత్వ ఖాళీ పైవిధంగా భర్తీచేయడం జరిగింది. పంచాయితీ సమితి సమావేశం 1970-71వ సంవత్సరపు సమితి వార్షికనివేదికను ఆమోదించింది. దోమకొండలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుచేయడానికి సమావేశం విజ్ఞప్తియించింది.

# బ్యాంకుల జాతీయకరణపై గోష్ఠి

నిజామాబాద్ టౌన్‌హాలులో ఇటీవల బ్యాంకుల జాతీయకరణ, అను అంశంపై జరిగిన గోష్ఠికి నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. కె. సురయా అధ్యక్షత వహిస్తూ, జాతీయమైన బ్యాంకులవల్ల సామాన్య ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రస్తావించారు.

క్షేత్ర ప్రచార శాఖ హైదరాబాదు ప్రాంతీయ అధికారి శ్రీ బి. ఎస్. మూర్తి గోష్ఠిని ప్రారంభిస్తూ, బ్యాంకులను జాతీయం చేసిన తర్వాత ఇంతవరకు మూడు వేల బ్యాంకి శాఖలను ఏర్పాటుచేశారన్నారు.

దేశంలో 10 వేల జనాభా కలిగిన ప్రతి గ్రామానికి ఒక బ్యాంకి ఏర్పాటుఅయ్యే రోజులు కనుచూపు మేరలోనే వున్నాయని ఆయన చెప్పారు

గోష్ఠిలో జరిగిన చర్చలో శ్రీయుతులు ఏవీ. జూరన్, ఎ. బి. కిలక్ష్మణ్, రామబ్రహ్మం, నారాయణరావు, సత్యనారాయణ, హెచ్. ఎ. షనాయ్, బి. శారకం పాల్గొన్నారు.

తొలుత క్షేత్ర ప్రచార శాఖ అధికారి శ్రీ ఏ. శ్రీపతిరావు విశిష్టులకు స్వాగతం చెప్పారు. ఎస్. భిగయిత్ వందన సమర్పణ చేశారు.

# వరంగల్లు జిల్లాలో స్వతంత్రపార్టీకి రాజీనామాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 11— స్వతంత్ర పార్టీ వరంగల్లు శాఖ నుంచి ఇటీవల రాజీనామా ఇచ్చినవారు, తమ నాయకునికి కొత్త కాంగ్రెసు పినినికి మధ్య సంప్రతింపులు జరుగుతుమైతే, కొత్త కాంగ్రెసులో మూకుమ్మడిగా చేరవచ్చునని అంటున్నారు.

కొత్త కాంగ్రెసు పి. సి. సి. కార్యాలయం నుంచి విన్న విడుదలచేసిన ప్రకటనలో ఈ వివరం తెలియ జేశారు.

శ్రీ కె. కాశీనాథం అధ్యక్షతన గత జులై 25వ తేదీన వరంగల్లుజిల్లా స్వతంత్ర పార్టీ సమావేశం జరిగింది. జిల్లా పార్టీని రద్దు చేసుకోవలసిందని ఆ సమావేశంలో రాష్ట్రపార్టీకి సిఫారసు చేసినట్టు ఆ ప్రకటనలో తెలియజేశారు. కొత్త కాంగ్రెసు అధ్యక్షుడితో సంప్రతింపులు జరపడానికి శ్రీ కాశీనాథంకు ఆ సమావేశం అధికారం ఇచ్చింది.

## భూమి తగాదా విషయమై కొట్లాటలో ఇరువురి మృతి

హైదరాబాద్, ఆగస్టు 11— హైదరాబాద్ జిల్లా, హయత్‌నగర్ తాలూకాకు చెందిన నద్దల్ గ్రామంలో భూమి తగాదా సంబంధంగా జరిగిన కొట్లాటలో ఇరువురు వ్యక్తులు చురణించారని ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

# ఖమ్మం సమితిలో 109 ఎకరాలకు పట్టాలు పంపిణీ

## జిల్లా కలెక్టరుచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, ఆగస్టు 11— ఖమ్మం సమితికి చెందిన రఘునాథపాలెం గ్రామంలో 109 ఎకరాల ప్రభుత్వ బంజరాయిభూమికి సంబంధించిన 33 పట్టాలను జిల్లాకలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి ఈ నెల ఆయిదవ తేదీన పంచిపెట్టారు. అర్హులైన గ్రామస్థులు సమర్పించిన విజ్ఞప్తిపత్రాలను, పిటిషన్లను స్వీకరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో కలెక్టరు శ్రీ పార్థసారథి ప్రసంగిస్తూ, వర్షాభావం వల్ల పైర్లకు నీటిలభ్యతలేని సమయం విలువ వ్యక్తంచేశారు. గ్రామంలో చౌక దుకాణాలను ప్రారంభించడం, జరుగుతుందని అర్హులైన గ్రామస్థులకు హామీ ఇచ్చారు.

గ్రామస్థులు పట్టాపత్రాలలో ఒక అప్రోచ్ రోడ్డు నిర్మించాలని చేసిన అభ్యర్థనను ప్రస్తావించి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్

## చర్మ వ్యాధులు

ఆర్ శంకరనారాయణన్ బి.ఎ., బి.ఎల్

సిద్ధవిధానంలో విస్తృత పరిశోధనలు కావించి ఎగ్జిమా దద్రుం పొట్టుట, రసి కారుట, ప్సోరిసిస్, (స్కాల్ పార్మేషన్), స్పర్శజ్ఞానం లేకపోవుట, నల్లమచ్చల యింకా యితర దీర్ఘ చర్మ వ్యాధులకు విశిష్టమైన చికిత్సలను కనిపెట్టారు. రోగులు ఆయనను ఈ క్రింది కేంద్రాలలో కలుసుకొని మందులు తీసుకోవచ్చు

గమనిక : ఆయనను కలుసుకోలేని రోగులు తమ వ్యాధి వివరాలను ఇంగ్లీషులో వ్రాసి, మందులను పోస్టుద్వారా తెప్పించుకోవచ్చు.

| | | |
|---|---|---|
| మచిలీపట్నం | : | 13-8-71. ఇందిరా భవన్ హోటల్ |
| తాడేపల్లిగూడెం | : | 14-8-71. శాంతి నివాస్ హోటల్, రైల్వే స్టేషన్ దగ్గర. |
| కాకినాడ | : | 15-8-71. ఉడిపి లాడ్జి. |
| రాజమండ్రి | : | 16-8-71. శాంతి నివాస్ హోటల్. |
| విశాఖపట్నం | : | 17-8-71. హోటల్ విశాఖ. |
| గుంటూరు | : | 19-8-71. ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్. |
| చీరాల | : | 20-8-71 జీవన్ లాడ్జి. |
| ఒంగోలు | : | 21-8-71 హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్. |
| నెల్లూరు | : | 22-8-71. శ్రీ కోమల లాడ్జి. |
| తిరుపతి | : | 23-8-71. హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ దగ్గర. |

**Ananda Vaidyasalai,**
PALANI (Tamil Nadu)



## ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ

క్యాంప్ ఆఫీసు దిల్‌కుష్ : హైదరాబాద్—4

అర్హత టైజుమెంటు నెం 8/71
తేది 7-8-1971

1971—72 విద్యా సంవత్సరమునకు యం యస్‌సి. (హోంసైన్స్) డిగ్రీ కోర్సులో ప్రవేశం.

హైదరాబాద్, కాలేజి ఆఫ్ హోంసైన్స్ "ఫుడ్స్ మరియు న్యూట్రిషన్"లో యం. యస్‌సి (హోంసైన్సు) డిగ్రీ కోర్సుకు ప్రవేశమునకు నిర్ణీత పారములో దరఖాస్తులు కోరబడుచున్నవి.

పైన తెలియపర్చబడి కోర్సులో ప్రవేశమునకుగాను దరఖాస్తు పారములు, మరియు ప్రాస్పెక్టసు కొరకు ప్రతివానికి రు. 2/-లు స్వయంగాగాని, లేదా మనీ ఆర్డరుద్వారా గాని చెల్లించి, రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ కాంప్ ఆఫీసు, దిల్‌కుష్ హైదరాబాద్—4 వారి నుండి పొందవచ్చును. దరఖాస్తు పారములు, మరియు ప్రాస్పెక్టసు పోస్టుద్వారా పొందగోరు అభ్యర్థులు అని వంపవలసినదిగా కోరు అభ్యర్థన ఎత్రము పంపుతూ పూర్తి అడ్రసు తెలియ వరచాలి. దానితో పాటుగా చెల్లించిన రు. 2/-లకు మనీఆర్డరు రసీదు జతపర్చాలి.

ప్రవేశమునకు అర్హతలు :

యం. యస్‌సి (హోంసైన్సు) : ఎం. ఎస్‌సి (హోంసైన్సు) కోర్సులో ప్రవేశము పొందగోరు అభ్యర్థులు హోంసైన్సులో ఈ యూనివర్శిటీ యొక్క బాచులర్స్ డిగ్రీ పరీక్ష పాసై వుండాలి. లేదా దీనికి సమానముగా గుర్తింపబడిన పరీక్ష రెకార్డ్ డివిజన్‌లో పాసై వుండాలి. మరియు అభ్యర్థులు ఇంటర్నల్ అసెస్‌మెంట్ సిస్టం క్రింద బి. ఎస్‌సి. (హోంసైన్సు) గ్రాడ్యుయేషన్‌కు కావలసినవి పూర్తిచేసి వుండాలి. మరియు సరాసరి కనిసం 2.50 గ్రేడ్ పాయింట్ పొందిన అభ్యర్థులు కూడా కోర్సులో ప్రవేశము పొందుటకు అర్హులు.

నోట్: డొమెస్టిక్ సైన్సులో డిప్లొమాతో మరియు టీచింగ్/రీసెర్చి/ఎక్స్‌టెన్షన్‌లో 5 సంవత్సరములు తక్కువకాకుండా అనుభవము కలిగివుండి బి. ఎ. లేదా బి. ఎస్‌సి అయివున్న యూనివర్శిటీ / ఎఫిలియేషనులో పనిచేయుచున్నవారు కూడా కోర్సులో ప్రవేశము పొందుటకు అర్హులు.

అన్ని విధముల పూర్తిచేయబడిన దరఖాస్తులు రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీవారికి 25-8-1971 తేదీలోగా అందేవిధంగా పంపాలి

గడువు తేదీ తరువాత చేరు దరఖాస్తులు పరిశీలింపబడవు.

క్యాంపు ఆఫీసు: "దిల్‌కుష్"
హైదరాబాద్-4

జి. వెంకటరత్నం,
రిజిస్ట్రార్.



ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చదవండి.



SHAKTI
CATTLE FEED

అధిక పాల ఉత్పత్తికి — తగిన శక్తికి
లక్ష్మి స్టార్చ్ లిమిటెడ్
వారి "శక్తి పశుగ్రాసము"నే వాడండి!

ఖర్చు స్వల్పము — ఎక్కువ ఆదాయము

పిటమినులు ఖనిజములు, ధాన్యములతో రసాయనిక పద్ధతులు ప్రకారము ప్రత్యేక నిపుణుల తయారైనది.
ఇది భారతదేశములో పేరుపొందినది అనేక పెద్దపెద్ద రైతులు వాడుచున్నారు
తయారు చేయువారు : లక్ష్మి స్టార్చ్ లిమిటెడ్
పాడరం ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు ఏరియా, హైదరాబాద్—33, ఫోను: 71361-(4)
డ్రాంచీ: లక్ష్మి స్టార్చ్ లిమిటెడ్
సూరీభవన్, సత్యనారాయణపురం, విజయవాడ-3, ఫోను నెం. 7955
స్టాకిస్ట్: లక్ష్మి ఏజన్సీస్, 2-1-329/18నల్లకుంట, హైదరాబాద్-20 ఫోన్ నెం 37672.
సరుకు సరఫరా చేయుటకు ప్రతి ప్రదేశమందును స్టాకిస్టులు కావలయును


## తణుకు గ్రామపంచాయతీ టెండరు నోటీసు

ROC. No. 1012/71 c

1971—72 సంవత్సరానికు తణుకు గ్రామ పంచాయతీకి కావలసిన ఈ దిగువ వివరించిన వస్తువులు సప్లయి చేయుటకుగాను పంచాయతీ స్పెషలాఫీసరు వారిచేగాని వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని ది 23-8-1971 తేదీ సా 4.00ల వరకు టెండర్లు స్వీకరింపబడి అదేరోజున సా 4.30 లకు సదరు టెండర్లు తెరువబడునని యిందుమూలముగా తెలియపర్చనైనది.

| వ నెం. | కావలసిన వస్తువు వివరం | ధరావతు సొమ్ము |
|---|---|---|
| 1. | ఎలక్ట్రిసిటీ లైటింగు సామానులు | 100 |
| 2. | పబ్లిక్ హెల్తు సామానులు | 100 |
| 3. | ముగ్గు వేయించుటకు రేటు కాంట్రాక్టు | 25 |

సం) జి. వెంకటనారాయణ,
స్పెషలాఫీసరు.

# విపణివీధి

విజయవాడ ఆగస్టు 11—

### బులియన్ మార్కెట్

| | |
|---|---|
| పండి 1 కిలోగ్రామ్ | 570-00 |
| 10 గ్రాములు | 5-75 |

### కొబ్బరి కాయలు (1000)

| | |
|---|---|
| విజయవాడలో | 450-00 |
| పాలకొల్లులో | 390-00 |
| అమలాపురంలో (చిన్నవి) | 400-00 |

### (ధాన్యం కొత్తవి)

| | | |
|---|---|---|
| అక్కుపట్లు | 100 కి. గ్రా. | 72-00 |
| నెంబర్లు | | 80-00 |

### బియ్యం

| | | |
|---|---|---|
| అక్కుపట్లు | 100 కి. గ్రా. | 110-00 |
| నెంబర్లు | | 125-00 |

### అపరాలు

| | |
|---|---|
| కందులు | 135-00 |
| మినుములు | 195-00 |
| పెసలు | 117-00 |
| కనగలు | 110-00 |
| వేరుశనగకాయ | — |
| వేరుశనగ పప్పు | — |
| వేరుశనగనూనె | 440-00 |

న్యూయార్క్, ఆగస్టు 11— భద్రతా పరిషత్తుకి వచ్చే సెప్టెంబర్‌లో జరగనున్న ఎన్నికలలో ఇండియా అభ్యర్థిత్వాన్ని 27 మంది సభ్యులుగల ఆసియన్ గ్రూపు మొన్న ఆమోదించింది.

# ఆకాశవాణి

## శుక్రవారం ఆగస్టు 13

### విజయవాడ

ఉ॥ 7.15 గాంధి మ్యూజియం. 7.45 ప్రాంతీయ సంగీతం. మా॥ 11.45 చిత్రతరంగిణి. 12.40 కార్మికుల కార్యక్రమం 1.20 చిత్ర తరంగిణి. 1.30 తరుణీమండలి 2.10 ఎం. బాలముర శీకృష్ణ సా॥ 6.15 పద్య పఠనం. ఎ. వి. రామదాస్. 6.30 చిత్ర తరంగిణి. 7.15 ఎంటర్‌టైనుమెంటు 7.45 ప్రహేళికవదం-సమర్పణ: జి. కృష్ణ 8.00 యువభారతి. 8.15 భారతి భారతి 8.30 హరికథ — కె. సుబ్బారావు

### హైదరాబాద్ ఎ

ఉ॥ 6.45 భజగోవిందం ఎం ఎస్ సుబ్బులక్ష్మి. 7.15 గాంధిమార్గము. 7.40 సంకీర్తనం. 8.20 కృష్ణ కృష్ణ మాధవ సమర్పణ పాలగుమ్మి విశ్వనాథం. మా॥ 12.05 చిత్రసీమ 12.20 హిందీపాఠం 1.10 ఎస్ ఎల్. ఎ శాస్త్రి వయోలిన్. 1.30 తరుణీ మండలి - శ్రీలకార్యక్రమం. 2.10 శ్రీకృష్ణలీలలు-నాటిక, సమర్పణ: సురభి నాట్య మండలి. సా॥ 6.30 ఇల్లూ వాకిలి. 7.00 అనగ-అనగ. కథాకథక(పిల్లలకు). 7.15 గ్రామస్థుల రేడియోగోష్ఠి. 7.45 చిత్రసీమ. 8.00 నడిచొస్తున్న చరిత్ర 8.15 ఎస్.ఎల్.ఎ.శాస్త్రి వయోలిన్. 9.15 భారతి భారతి తుల్సీదాసు కవితావళి.

### హైదరాబాద్ - బి

ఉ॥ 7.05 యువవాణి. 9.00 ఎల్. రాయన్న : క్లారినెట్ మహమ్మద్ సుభాన్ : తబ్లా. మా॥ 2.00 ఎల్. రాయన్న : క్లారినెట్. 2.20 ఫిల్మిగానే. 2.30 బిహాగ్ సేయే. సా॥ 5.30 యువవాణి. 8.05 మరాఠీ కార్యక్రమం. 8.35 సుగం సంగీత్. 9.00 ఫిల్మిగానే. 9.30 ఉర్దూలో కార్యక్రమం.

### మద్రాసు-ఎ

ఉ॥ 7.30 సంగీత మంజరి, 7.45 సంగీత నాటిక (తమిళం) 9.04 చిత్రగానం మా॥ 12.04 కె. ఎస్. రుక్మిణి వెంకటాచలం: గాత్రం. 12.35 విరామ సంగీతం. 12.50 మెల్లిసై: త్రిపురి శేషాద్రి. 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 2.10 గాత్రం. 2.30 పి మీ కి సుందరం నాదస్వరం. 3.04 కె ఎస్ రుక్మిణి వెంకటాచలం: గాత్రం. సా॥ 5.00 వాద్యసంగీతం. 6.00 విరామ సంగీతం 6.45 చిత్రగానం. 7.30 వ్యవసాయదారులకు. 8.00 ప్రసంగం. 8.30 నాటిక (తమిళం) 9.15 చిదూర్ సుబ్రహ్మణ్యపిళ్లై: గాత్రం. 10.30 క్షేత్రజ్ఞపదం






## ఈ దిగువ కేంద్రములలో రేపే విడుదల!

ఉదయం ఆటలో ప్రారంభం!

| | | |
|---|---|---|
| విజయవాడ | — | రాజకుమారి |
| విశాఖపట్టణం | — | పరమేశ్వరి పిక్చర్ ప్యాలెస్ |
| రాజమండ్రి | — | కృష్ణా |
| ఏలూరు | — | విజయలక్ష్మి |
| ఏలూరు | — | శ్రీ గోపాలకృష్ణ |
| విజయనగరం | — | వెంకటేశ్వరా |
| మచిలీపట్టణం | — | కృష్ణ కోర్ |
| భీమవరం | — | స్వామీజీ |
| గుడివాడ | — | శ్రీ బాలాజీ |
| అమలాపురం | — | శ్రీనివాస |
| తణుకు | — | శ్రీ వీరనారాయణ |
| తాడేపల్లిగూడెం | — | కృష్ణబాలాజీ |
| పాలకొల్లు | — | రత్నం |
| గుంటూరు | — | శేషమహల్ & శ్రీనివాస |
| తెనాలి | — | రత్న |
| చీరాల | — | శ్రీ గోపాలకృష్ణ |
| ఒంగోలు | — | శ్యాంప్రసాద్ |
| హైదరాబాద్ | — | సాగర్ |
| " | — | సంగం |
| " | — | శ్యామ్ |
| సికింద్రాబాద్ | — | అలంకార్ |
| వరంగల్ | — | నవీన్ |
| తిరుపతి | — | వెంకటేశ్వర |
| కర్నూలు | — | నవరంగ్ |
| కడప | — | రహత్ |
| బళ్ళారి | — | ముబారక్ |
| తదుపరి చిత్రం | : | కాకినాడ - లక్ష్మి |


కేశనేని బ్యానర్
బంగారు కుటుంబం
నిర్మాతలు కె. వీరరాఘవనాయుడు, కె. ప్రభాకరనాయుడు
దర్శకత్వం. కె.ఎస్.ఆర్.దాస్
అంజలి.గుప్తు.కృష్ణ.రామకృష్ణ.విజయనిర్మల.జాజిరి.ప్రభాకరరెడ్డి.నాగభూషణం



వాసంతి సమర్పించు శ్రీకల్పనాలయా
భలేపాప
దర్శకత్వం
కె.ఎస్.ప్రకాశరావు
నిర్మాత-వాసంతి B.A

దిగుబడి నధికం జేసే గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు వాడితే, అధిక లాభాలు ఖాయం.
ఎక్కువ పోషక పదార్థాలున్న గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు అన్ని రకాల పైర్లకు బాగా పనికొస్తాయి, ఎందుకనంటే :
■ వాటిలో నత్రజని అమోనియా రూపంలో ఉంటుంది. ■ వాటిలో ఉన్న భాస్వరామ్లం పూర్తిగా నీటిలో కరుగుతుంది. ■ అవి గుళ్ళ గుళ్ళుగా ఉండటం వల్ల అన్ని విధాలా అనువైనవి.
గ్రోమోర్ వాడటం వల్ల పంట దిగుబడి ఎట్లా పెరిగేది దేశం అంతటా వేలకు వేల రైతులు తెలుసుకున్నారు. మీరు కూడా గ్రోమోర్ వాడి లాభాలు సంపాదించండి!

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 గ్రోమోర్ యస్.పి.కె. 22-22-11
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0 గ్రోమోర్ యూరియా 46-0-0

మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులు మీకు దగ్గరలో నున్న ప్యాక్టరీ వారి ఎరువుల డిస్ట్రిబ్యూటర్ల వద్ద కొనండి.

చేనుకు చేవ
రైతుకు రొఖ్ఖం—
గ్రోమోర్
కోరమాండల్ ఫెర్టిలైజర్స్
AIYARS-CF.158 TL-AP


Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.